నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
మంగళవారం 19 మార్చి 2024 పేజీలు 12
ప్రకాశం బాపట్ల

# ఆర్యవైశ్యులకు అండగా ఉంటాం

**టిడిపితోనే ఆర్యవైశ్యుల అభివృద్ధి సాధ్యం - 15వ డివిజన్‌లో వైసిపిని వీడిన ఆర్యవైశ్య కుటుంబాలు**

**పార్టీ కండువా కప్పి స్వాగతం పలికిన దామచర్ల - వైసిపి ఎంపి అభ్యర్థి చెవిరెడ్డి జగన్ బినామీ: దామచర్ల**

**టిడిపికి పట్టంకట్టండి, సైకోను ఇంటికి సాగనంపండి: మాగుంట రాఘవరెడ్డి**





ఒంగోలు, మేజర్‌న్యూస్ : టిడిపితోనే ఆర్యవైశ్యులు అన్ని విధాలుగా అభివృద్ధి సాధ్యమని, ఆర్యవైశ్యులకు తాము అన్ని విషయాల్లో అండగా ఉంటామని మాజీ శాసన సభ్యులు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ అన్నారు. సోమవారం మధ్యాహ్నం ఒంగోలు నగరంలోని 15వ డివిజన్ పరిధిలోని సంతపేటలో వైసిపి నేతలు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. దామచర్లతో పాటు మాగుంట రాఘవరెడ్డి ఈ కార్యక్రమానికి హాజరైయ్యారు. ఆర్యవైశ్య వైసీపీ నాయకులు కనమర్లపూడి హరి ప్రసాద్, కొంకిమాళ్ళ శ్రీనివాసరావు, టి. రంగస్వామి, మువ్వల నాగ రాజు, నూకల శ్రీనివాసరావు, దేవకి శ్రీనివాసరావు, పి.రవికుమార్‌లతో పాటు వారి అనుచర వర్గం సుమారు 65 మందికి దామచర్ల జనార్ధన్ పార్టీ కండవలు కప్పి సాదరంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు అన్నీ విధాలుగా అండగా ఉంటామన్నారు. టిడిపి పాలనలోనే ఆర్యవైశ్యల అభివృద్ధి సాధ్యమన్నారు. ఎంపి అభ్యర్థి చెవిరెడ్డి జగన్ బినామి, ఆస్తులు పెంచుకోవడానికి ఇక్కడి వచ్చారు తప్పా, ప్రజల సంక్షేమం కోసం కాదన్నారు. అందరివాడు మాగుంట రాఘవ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. మాగుంట రాఘవరెడ్డి మాట్లాడుతూ సైకో పాలన పోవాలి, సైకిల్ పాలన రావాలన్నారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దూండి రాకేష్, మంత్రి శ్రీనివాసరావు, మలగా రమేష్, కొల్లిపల్లి సురేష్, కొప్పురావూరి సురేష్, పబ్బిశెట్టి భాస్కర్, ఆర్యవైశ్య నాయకులు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కూటమికే పట్టంకట్టేందుకు

# ప్రజలు సిద్ధం

**చరిత్రలో నిలిచేలా తీర్పు ఇవ్వనున్న ప్రజలు**

**ఆంధ్రప్రదేశ్‌లో తెదేపా, జనసేన, బిజెపిదే అధికారం**

**అవినీతిలో పోటీపడ్డ వైసిపి మంత్రులు**

**ప్రభుత్వ కార్యాలయాలను తనఖా పెట్టిన ఘనత వైసిపిదే**

**తెదేపా బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి**

పర్చూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమికి ప్రజలు పట్టంకట్టేందుకు సిద్ధంగా ఉన్నారని, రాష్ట్ర వ్యాప్తంగా వన్‌సైడ్ ఎలక్షన్ జరగబోతున్నాయని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ పాలనకు స్వస్తి పలికేందుకు ప్రజలు సిద్ధమయ్యారని దీనికి ప్రత్యక్ష సాక్ష్యం బొప్పూడి సభ అన్నారు. ప్రజా గళం సభ చరిత్ర సృష్టించిందన్నారు. ప్రజలు తరలి తండోపతండాలుగా తరలివచ్చారన్నారు. జగన్ రెడ్డి అవినీతి ప్రభుత్వాన్ని గద్దె దించాలని ఆంధ్రప్రదేశ్ ప్రజలు నిర్ణయించుకున్నారని నిన్నటితో తేలిపోయిందన్నారు. వైకాపా ప్రభుత్వాన్ని తరిమికొట్టేందుకు ప్రజాగళం సభకు లక్షల్లో జనం వచ్చి తమ మద్దతు తెలిపారని చెప్పారు. జగన్ రాష్ట్రం నుంచి పారిపోయేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. జగన్ హయాంలో ఆంధ్రప్రదేశ్ సర్వనాశనం, ఆయన వికృత క్రీడకు అన్ని వర్గాల ప్రజలు బలైపోయారన్నారు. వైఎస్సార్‌సీపీ, భారత జాతీయ కాంగ్రెస్ పార్టీలు వేరు కాదు. ఈ రెండు పార్టీలు ఒకే కుటుంబానికి చెందినవని తెలిపారు. జగన్‌రెడ్డి ప్రభుత్వంపై రాష్ట్ర ప్రజలు ఆగ్రహంతో ఉన్నారన్నారు. అభివృద్ధిలో పోటీ పడాల్సిన రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసి వైకాపా మంత్రులు అవినీతిలో పోటీ పడుతున్నారని ధ్వజమెత్తారు.జగన్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని వారికి అర్థమైందన్నారు.

కేంద్ర ప్రభుత్వ సహకారంతో తెలుగుదేశం ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును 72% పూర్తి చేసిందని, 2019లో అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం పోలవరం ప్రాజెక్ట్‌ను అడ్డుకుందన్నారు. రెండు శాతం పనులు కూడా పూర్తి చేయలేని దుస్థితికి వైసిపి ప్రభుత్వం వెళ్ళిందన్నారు. వైఎస్సార్ సీపీ హయాంలో రాష్ట్రంలోని ప్రాజెక్టులన్నీ అధ్వాన్నంగా మారాయని కనీసం ఉన్న గేట్లకు గ్రీజు పెట్టలేని దద్దమ్మ ప్రభుత్వం అన్నారు. జగన్ పాలన ఆర్థిక దుర్వినియోగం, అవినీతికి

మిగతా 3లో

## ఎమ్మెల్యే ఏలూరి గెలుపు కోసం పని చేయండి: ఎమ్మెల్యే గొట్టిపాటి



యద్దనపూడి, మేజర్‌న్యూస్: ఉమ్మడి కూటమి బలపరిచిన తెలుగుదేశంపార్టీ పర్చూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా ఏలూరి సాంబశివరావును సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పిలుపునిచ్చారు. సోమవారం గొట్టిపాటి ఆయన స్వగ్రామమైన యద్దనపూడి గ్రామంలో చాకలిపాలెం, ముస్లిం, యస్ సి కాలని, వడ్డెర సామాజిక వర్గాల వారీతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ పాలనలో పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలు, వంట గ్యాస్ ధర, ఇసుక ధరలు, నిత్యావసర వస్తువుల ధరలు ఇలాంటి ఎన్నో అంశాలను వివరించారు. అన్నా క్యాంటీన్లు మూత, అందని సీఎం సహాయ నిధి, విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్, విదేశీ విద్య రద్దు, దుల్హన్ పథకం రద్దు, ఉద్యోగులకు అందని పీఆర్సీ, సంక్రాంతి, క్రిస్టమస్ కానుకలు, రంజాన్ తోఫా, ఇలా చెప్పుకుంటూ పోతే ప్రభుత్వ వైఫల్యాలు ఎన్నో ఉన్నాయని, ప్రజలు వాటి అన్నింటిని గుర్తు ఉంచుకొని పాలనలో విఫలం అయిన ఈ ప్రభుత్వానికి ఓటు వేయటం వృధా అని, ఎవరు తమ ఓటును వృధా చేసుకోకుండా మీ ఓటును సైకిల్ గుర్తుపై వేసి ఓటును సద్వినియోగం చేసుకోవలసినదిగా ఎమ్మెల్యే కోరారు.



**బుర్రా అరాచకాలు భరించలేక కనిగిరి ప్రజలు తిరగబడ్డారు: ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి**

బుర్రా శైలితో ప్రమాదకర పరిస్థితిలో రాజకీయ వాతావరణం

12 లో...

## ఈసి మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలి: కలెక్టర్

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో వున్నందున ఎన్నికల ప్రచారానికి సంబంధించిన కరపత్రాలు, వాల్ పోస్టర్స్, బ్యానర్స్ తదితర ప్రచార సామగ్రిని ముద్రించే సమయంలో ఎన్నికల కమీషన్ జారీ చేసిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ఏ.ఎస్. దినేష్ కుమార్ స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దినేష్ కుమార్, జిల్లాలోని



ప్రింటర్స్ యాజమానులు, అసోసియేషన్ ప్రతి నిధులతో సమావేశమై, ఎన్నికల కమీషన్ జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఎన్నికల ప్రచారానికి సంబంధించిన కర పత్రాలు, వాల్ పోస్టర్స్, బ్యానర్స్ తదితర ప్రచార సామాగ్రిని ముద్రించే సమయంలో ప్రింటర్స్ తీసుకోవాల్సిన చర్యలపై వివరించారు. ఈ సంధర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ, రెప్రెజెంటేషన్ ఆఫ్ పీపుల్ యాక్ట్ సెక్షన్ 127 ఏ ప్రకారం ఎన్నికల ప్రచార సామాగ్రిని ముద్రించే సమయంలో తప్పనిసరిగా

మిగతా 3లో

# ఎయిర్ క్రాఫ్ట్ ల్యాండింగ్ ట్రయల్ రన్ విజయవంతం: జిల్లా ఎస్పీ

బాపట్ల, మేజర్‌న్యూస్:ఎయిర్ క్రాఫ్ట్ ల్యాండింగ్ ట్రయల్ విజయవంతం అయ్యేందుకు పటిష్ట బందోబస్తు ఏర్పాటుచేసిన జిల్లా ఎస్పీకి కృతజ్ఞతలు తెలియజేశారు వైమానిక దళ అధికారులు.అత్యవసర పరిస్థితులలో విమానాలు కిందకు దిగడానికి 16 నెంబర్ జాతీయ రహదారి పై కోరిశపాడు మండలం పిచికల గుడిపాడు వద్ద 4.1 కి.మి ల మేర నిర్మించిన ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటీ ప్రాంతంలో ఎయిర్ క్రాఫ్ట్ ల్యాండింగ్ ట్రయల్ రన్ ను మార్చి 18 న సోమవారం భారత వైమానిక దళం అధికారులు నిర్వహించారు. ట్రయల్ రన్ విజయవంతంగా జరగడానికి సుమారు 528 మంది పోలీసులతో జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి స్వయంగా భద్రతా ఏర్పాట్లను పరిశీలించి అధికా రులకు పలు సూచనలు చేశారు. ప్రయాణికులకు, వాహనదారులకు ఇబ్బందులు కలుగకుండా వాహనాలను దారిమళ్ళించారు.






ఎయిర్ క్రాఫ్ట్ ల్యాండింగ్ ట్రయల్ విజయవంతం అయ్యేందుకు పటిష్ట బందోబస్తు ఏర్పాటుచేసిన జిల్లా ఎస్పీకి వైమానిక దళ అధికారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వరదలు, భూకంపాలు, ప్రకృతి విపత్తులతో పాటు అత్యవసర పరిస్థితులలో విమానాలను ల్యాండింగ్ చెయ్యడానికి అనువుగా 16 నెంబర్ జాతీయ రహదారి పై పిచికల గుడిపాడు వద్ద ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటీ నిర్మించడం జరిగిందన్నారు. గత సంవత్సరం డిసెంబర్ నెలలో ట్రయిల్ రన్ విజయవంతంగా నిర్వహించడం జరిగిందని, వైమానిక దళం అధికా రులు నిర్వహించిన ఎయిర్ క్రాఫ్ట్ ల్యాండింగ్ ట్రయ ల్ రన్ కూడా విజయవంతం అవడం చాలా సంతో షంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జాయి ంట్ కలెక్టర్ సి.హెచ్ శ్రీధర్, వైమానిక దళ అధి కారులు, అడిషనల్ ఎస్పీ టి.పి. విఠలేశ్వర్ ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## తల్లి జ్ఞాపకార్థం వైద్యశాలలో మంచం బహుకరించిన రజిని




బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: విశ్వహిందూ పరిషత్ సత్సంగ మహిళా ప్రముఖ్ బండ్రెడ్డి రజని పుట్టినరోజు సందర్భంగా వారి అమ్మ మండలి వెంకటరమణ జ్ఞాపకార్థం బాపట్ల శ్రీ పొట్టి శ్రీరాములు ఏరియా వైద్యశాల నందు హాస్పిటల్ కాట్ ఆసుపత్రిలో చేరిన రోగులు ఆరోగ్య సంరక్షణ అవసరమైన ఇతరుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన మంచం.ఈ పడక రోగి యొక్క సౌలభ్యం, శ్రేయస్సు కోసం, ఆరోగ్య సంరక్షణ కార్మికుల సౌలభ్యం కోసం ప్రత్యేక లక్షణాలను కలిగి ఉన్న సాధారణ లక్షణాలలో మొత్తం మంచం, తల, పాదాలకు సర్దుబాటు చేయగల ఎత్తు, సర్దుబాటు చేయగల సైడ్ రెయిల్‌లు, ఎయిర్ బెడ్ బహుకరించారు. అనంతరం వార్డు లో ఉన్న క్షతగాత్రులకు పండ్లు అందించారు. ఈ సందర్భంగా ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ కొప్పుల సిద్ధార్థ మాట్లాడుతూ రజిని పుట్టినరోజు సందర్భంగా వారి తల్లి పేరు మీద మంచం బహుకరించటం అభినందించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ కార్యవర్గ సభ్యులు, వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.


## వృద్ధురాలిని తప్పించబోయి అదుపు తప్పి స్తంభాన్ని ఢీకొన్న బైక్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల రోడ్డు మీద వెళ్తున్న వృద్ధురాలిని తప్పించబోయి ద్విచక్ర వాహనం అదుపుతప్పి స్తంభాన్ని ఢీకొన్న యువకుడికి తీవ్రగాయాలైన సంఘటన సోమవారం బాపట్లలో చోటు చేసుకుంది. పాండురంగపురం రోడ్ లో మువ్వ అపార్ట్మెంట్స్ సమీపాన రహదారిలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న కనుమర్లపూడి మణిదీప్ ఎదురుగా వస్తున్న వృద్ధురాలను తప్పించబోయి స్తంభాన్ని ఢీకొట్టాడు. ఈ ఘటనలో అతనికి తీవ్ర గాయాలు కాగా వెనుక వస్తున్న వారి స్నేహితులు అప్రమత్తమై ఆటోలో బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించారు. ఏరియా వైద్యశాల డాక్టర్ భరత్ మణిదీప్ కి వైద్యం అందించారు.

## ఇన్విజిలేటర్ వరకే ఫ్యాన్





బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ పదో తరగతి పరీక్షలు జరుగుతున్న తరుణంలో బాపట్ల పట్టణం ఏవివి హై స్కూల్ నందు విద్యార్థులు అనేక అసౌకర్యాలకు గురయ్యామని తెలిపారు. ఉదాహరణకు త్రాగునీరు ఏర్పాటు చేసిన స్కూల్ సిబ్బంది కనీసం స్టూల్ మీద కూ డా ఏర్పాటు చేయకుండా నేల మీదే పెట్టిన వైనం. పరీక్షా కేంద్రాలలో పరీక్షలు రాసే విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చూడాలని ఉష్ణోగ్రతలు పెరు గుతున్నందున విద్యార్థులకు తాగునీరు అందుబా టులో ఉంచాలనీ జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసిన దానికి భిన్నంగా ఏవివి హైస్కూల్లో జరుగుతున్న పట్టిం చుకోని అధికారులు పరీక్ష రాసే పదో తరగతి విద్యార్థులు ఏడు రూములు కాను 137 మంది విద్యార్థులు పరీక్ష రాసే వెసులుబాటు కల్పించారని ఒక రూమ్ కి ఒక్క ఫ్యాన్ మా త్రమే ఉందని అది ఇన్విజిలేటర్ కూర్చునే స్థానం పైనే ఉందని మాకు ఎవరికీ గాలి రాక ఉక్కపోతకి గుర య్యా మని విద్యార్థులు తెలిపారు. అధికారులు స్పందించి రేప టి పరీక్షకు ఫ్యాన్స్ సౌకర్యం కల్పించాలని పిల్లలు కోరారు.

## మున్సిపల్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో పట్టణంలోని బాపట్ల మున్సిపల్ ఉన్నత పాఠశాలలోని పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆ పాఠశాలకు 198 మంది విద్యార్థులను కేటాయించగా నూరు శాతం హాజరయ్యారని అధికారులు కలెక్టర్ కి వివరించారు. పదో తరగతి పబ్లిక్ పరీక్షలు తొలి రోజు ప్రశాంతంగా సాగాయని జిల్లా కలెక్టర్ చెప్పారు. జిల్లా వ్యాప్తంగా 108 పరీక్షా కేంద్రాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదన్నారు. తొలిరోజు తెలుగు, సంస్కృతం, ఉర్దూ పరీక్షలు జరిగాయన్నారు. 17,436 మంది విద్యార్థులు పబ్లిక్ పరీక్షలు రాయాల్సి ఉండగా 16,806 మంది హాజరయ్యారన్నారు. బాపట్ల తహసీల్దార్ శ్రావణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## సమోసా విక్రయాలు చేసే కార్మికుడు రైలు ప్రమాదంలో మృతి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల రైల్వే స్టేషన్ మొదటి ప్లాట్ఫారం చివర రైల్ లో కాంట్రాక్ట్ పద్ధతిలో సమోసాలు, వాటర్ బాటిళ్లు విక్రయాలు చేసే షేక్ సమ్మర్ 45 వయస్సు రైలు క్రాసింగ్ పెట్టగా కాలకృత్యాలు తీర్చుకోనీ వద్దామని దిగి మళ్లీ ఎక్కే క్రమంలో జారిపడి ఉండొచ్చునని ప్రత్యక్ష సాక్షులు ఎవరూ లేనందున అన్ని కోణాలలో దర్యాప్తు చేస్తున్నామని జి ఆర్ పి ఎ ఎస్ ఐ రాజ్ కుమార్ తెలిపారు. కాంట్రాక్టర్ రాజేష్ వద్ద నుండి పూర్తి వివరాలు తీసుకొని అందిస్తామని అన్నారు.

## ప్రశాంతంగా 10వ తరగతి పరీక్షలు

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని 5 కేంద్రాల్లో10వ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని మండల విద్యాశాఖాధికారి ఎం.వి.వి ప్రసాద్ రావు సోమవారం తెలిపారు. 644 మంది విద్యార్థులకు 616 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనారు.28 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఆయన తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో153 మంది విద్యార్థులకు150, స్థానిక జూనియర్ కళాశాలలో 147 మందికి 142, స్థానిక శ్రీ సాయి పాఠశాలలో 158 మందికి 151, చాకిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 97 మంది విద్యార్థులకు 91, రామాయపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 89 మందికి 82 మంది విద్యార్థులు హాజరైనట్లు ఆయన తెలిపారు.

## ప్రశాంత వాతావరణంలో ప్రారంభమైన పది పరీక్షలు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన పదవ తరగతి వార్షిక పరీక్షల లో భాగంగా భట్టిప్రోలు మండల పరిధిలో ని ఐదు పరీక్షా కేంద్రాల లో పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సోమవారం ప్రారంభమయ్యాయని మండల విద్యాశాఖ అధికారి పులి లాజరు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు పరీక్షా కేంద్రాలలో 744 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావలసి ఉండగా 703 మంది మాత్రమే పరీక్షల లో పాల్గొన్నారన్నారు.41మంది విద్యార్థులు పరీక్ష కు గైర్హాజరయ్యారని ఆయన తెలిపారు.భట్టిప్రోలు తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాలలో 194 మందికి193 మంది,వెల్లటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 117 మందికి గాను 116 మంది,పెదపులివర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 125 మందికి 122 మంది,ఐలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 102 మందికి 83 మంది,కార్మూరు-పల్లికోన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 206 మందికి గాను 189 మంది విద్యార్థులు మాత్రమే పరీక్షలకు హాజరైనట్లు ఎంఈఓ లాజర్ తెలిపారు.విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా ఐదు సెంటర్లలో అన్ని వసతులు ఏర్పాట్లు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.భట్టిప్రోలు ఎస్ ఐ కాసుల శ్రీనివాసరావు తన సిబ్బందితో పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.

## మండలంలో పదో తరగతి పరీక్షలకు 666 మంది విద్యార్థులు హాజరు

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలో ఐదు జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాలల్లో 699మంది విద్యార్థిని విద్యార్థులు పదో తరగతి పరీక్షలు వ్రాసేందుకు గాను 666 మంది విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో త్రిపురాంతకం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏ సెక్షన్‌లో 188 మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్షలకు హాజరు కావలసి ఉండగా 176 మంది మాత్రమే పరీక్షలు హాజరయ్యారు. బి సెక్షన్‌లో 128 మందికి గాను 118 మంది హాజరయ్యారు. మండలం లోని ప్రభుత్వ గురుకుల బాలుర పాఠశాలలో 140 మంది పరీక్షలకు హాజరు కావలసి ఉండగా 139 మంది మాత్రమే పరీక్షలు హాజరయ్యారు. మేడపి జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో 100 మందికి గాను 96 మంది మాత్రమే హాజర య్యారు. మండలంలోని దూపాడు ప్రభుత్వ సాంఘిక సం క్షేమ గురుకుల బాలికల జూనియర్ కాలేజీలో 143 మందికి 137 మంది మాత్రమే హాజరయ్యారు. వీరిలో 699 మంది విద్యార్థుల్లో 33 మంది బాలబాలికలు పరీక్షలు హాజరు కాలే దు. ఈ ఐదు కేంద్రాల్లో పరీక్షలు సజావుగా జరిగాయి. పోలీ సు భద్రతతో విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణలో పరీక్షలు జరిగాయి.

# ప్రశాంత ఎన్నికల కొరకు సి యస్,డి జి పి లను తొలగించాలి



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ప్రశాంత వాతా వరణం లో ఎన్నికలు జరిగేందుకు వీలుగా, ఆంధ్రప్రదేశ్ చీఫ్ సెక్రటరీ జవహర్ రెడ్డి,డి.జి.పి.రాజేంద్రనాథ్ రెడ్డిలు ఇరువురుని వెంటనే తొలగించాలని సౌత్ ఇండియా కాపు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వేల్పూరి శ్రీనివాసరావు తెలిపారు. రాష్ట్రం లో ప్రశాంతంగా ఎన్ని కలు జరగాల్సి ఉన్నందున సిఎం జగన్ కు వీరభక్తులు గా ఉన్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి,డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు రాజేంద్రనాథ్ రెడ్డి లను వెంటనే తొలగించాలని కాపు ఉద్యమ నేత వేల్పూరి శ్రీనివాసరావు సోమవారం భారత ప్రభుత్వ ప్రధాన ఎన్నికల కమిషనర్ కు రాసిన లేఖలో విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం లో, రెవెన్యూ అధికారులు 90 శాతం మంది అవినీతి,అక్రమాలకు నిలయంగా పాలన చేశారన్నారు .కేవలం 18 నెలల కాలంలో ఓటు తొలగింపు వంటి అంశాలు మీద 42 వేల పిర్యాదు లు రావడం ప్రజాస్వామ్యానికి ప్రమాదం. వీటిలో 90 శాతం పిర్యాదు లు రెవెన్యూ, పోలీసు అధికారులు మీద ఉన్నాయి అని లేఖలో పేర్కొన్నారు. అదేవిధంగా అనేక జిల్లాల్లో ఎస్.పి., పోలీసు కమిషనర్ స్థాయి అధికారులు ప్రజా రక్షణ గాలికి వదిలేసి,జగన్ మెప్పు కోసం పని చేస్తున్న వారిని తక్షణమే తొలగించాలని ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేశారు.రాష్ట్రంలో నెలకొన్న అత్యంత అరాచకం చేస్తున్న అధికార పార్టీ గూండా లను వెంటనే అరెస్ట్ చేయాలని,కేంద్ర బలగాలను రాష్ట్రంలో నియామకం చేసి,శాంతి భద్రతల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని శ్రీనివాసరావు సూచించారు.ప్రతిపక్ష పార్టీల నాయకులు 75 వేల మంది మీద జగన్ ప్రభుత్వం పెట్టిన తప్పుడు కేసులను రద్దుచేయాలని కోరారు.పార్టీ అగ్రనేతలు పవన్ కళ్యాణ్,చంద్రబాబు నాయుడు లమీద కూడా,జగన్ కళ్ళల్లో ఆనందం కోసం పోలీసులు వారిని అరెస్టు చేసి,తప్పుడు కేసులు పెట్టారన్నారు.ఐదు సంవత్సరాల కాలంలో అనేక ఎన్నికల్లో జగన్ డైరెక్షన్లో పోలీసులు పెద్ద ఎత్తున ప్రతిపక్ష పార్టీలు నాయకుల మీద దాడులు చేశారని శ్రీనివాసరావు తెలియజేశారు.సీనియర్ అధికారులు 11 మంది ఉండగా, అత్యంత జూనియర్ గా 12వ స్థానంలో ఉన్న రాజేంద్రనాథ్ రెడ్డిని డిజీపీగా నియామకం చేసి, నిబంధనలను,అన్నింటిని తుంగలో తొక్కి పోలీసు వ్యవస్థను భ్రష్టు పట్టించినది జగనని ఆ లేఖలో శ్రీనివాసరావు పేర్కొన్నారు.

# జహ్నవి అకాడమీ డైరెక్టర్ జనార్ధన్ ప్రియురాలితో పరార్

**భార్య చిత్రపై బంధువర్గం, ప్రియురాలి బంధువులు బెదిరింపులు**

**నాకు న్యాయం చేయండి, వారి నుండి నాకు ప్రాణ హాని ఉంది**

**మీడియాతో బాధితురాలు చిత్ర కన్నీటిపర్యంతరం**



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలులోని జహ్నవీ అకాడమీ డైరెక్టర్ జనార్ధన్ ప్రియురాలితో పరారైయ్యారు. గత రెండు నెలల క్రితం జరిగిన ఘటన నేడు బయటకు రావడంతో అందరూ అవ్వాక్ అయ్యారు. అంతేకాకుండా భార్య చిత్రపై వారి బంధువర్గం బెదిరింపులకు దిగడంతో విషయం పూర్తి స్థాయిలో బయటకు వచ్చింది. సోమవారం అకాడమీలో మీడియా సమావేశం పెట్టి భార్య చిత్ర విషయం చెబుతూ కన్నీటి పర్యంతరమైయ్యింది. నా భర్త పుచ్చకాయల జనార్ధన్ మోపాడుకు చెందిన హరి చందనతో అక్రమ సంబంధం పెట్టుకున్నారు. ఈ క్రమంలోనే గత రెండు నెలల నుంచి కనిపించకుండా వెళ్లిపోయారు. అప్పటి నుండి కాలేజీ నడుపుకుంటున్నాము. నా భర్తపై స్పందన ఫిర్యాదు చేసేందుకు వెళితే నా భర్త బంధువులు నన్ను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ప్రియురాలి తండ్రి మోహన్‌రావు, మేనమామ నన్ను కూడా నన్ను అనేక విధాలుగా బెదిరిస్తున్నారని వాపోయారు. అంతేకాకుండా కాలేజి నుంచి బయటికి వెళ్లిపొమ్మని బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు నెలలుగా ఒక్కదాన్నే కాలేజి నడుపుతూ ఉన్నాను. నా భర్త మేనమామ అయినా మల్లాది శ్రీనివాసరావు నాకు ఎస్పీ తెలుసు డి.ఎస్.పి తెలుసు హైకోర్టు జడ్జి తెలుసు నువ్వు నన్ను ఏమి చేయలేవు అని బెదిరింపులకు దిగుతున్నారని అన్నారు. నీవు ఎక్కడికి వెళ్లిన ఏమి న్యాయం జరగదు, నీకు ఇష్టమెచ్చింది చేసుకోమని అనేక రకాలుగా బెదిరింపులకు దిగుతున్నారని కన్నీటిపర్యంతరమైయ్యింది. నాకు చేయాలని బాధితురాలు హరి చందన కోరారు.

## కూటమికే పట్టంకట్టేందుకు ప్రజలు సిద్ధం

**మొదటి పేజీ తరువాయి** మారుపేరుగా మారిందని ఆరోపించారు. కలెక్టరేట్ కార్యాలయాలు, రైతుబజార్ భవనాలు, ప్రభుత్వ కళాశాలలతో సహా అనేక ప్రభుత్వ ఆస్తులను జగన్ ప్రభుత్వం తనఖా పెట్టిందని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో తెదేపా జనసేన భాజపా కూటమి ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో విజయం సాధిస్తామన్నారు. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం, రాష్ట్రంలో తెదేపా జనసేన భాజపా కూటమి అధికారంలోకి రాబోతున్నాయన్నారు.త్వరలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు ఖాయమన్నారు.

### అన్నదాతల అప్రమత్తంగా ఉండాలి: ఎమ్మెల్యే ఏలూరి

రెండు రోజుల్లో కోస్తాంధ్ర ప్రాంతంలో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిందని అన్నదాతలంతా అప్రమత్తంగా ఉండాలని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. కోస్తాంధ్ర జిల్లాల్లో 6 నుంచి 12 సెం.మీ వర్షం పడే అవకాశం ఉందని ,యూర?ండ్ నుంచి ఒడిశా మీదుగా ఉత్తర కోస్తాంధ్ర వరకు ద్రోణి కొనసాగుతుందన్నారు. ద్రోణి ప్రభావంతో కోస్తాంధ్రలో ఎల్లుండి వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. అల్లూరి, కోనసీమ, తూ.గో.లో పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని, బాపట్ల, పల్నాడు, ప్రకాశంలో వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే ఏలూరి సూచించారు.

## మలగా రమేష్ అను నేను

- కార్పొరేటర్‌గా మూడేళ్ళు పూర్తి
- కౌన్సిల్‌లో ఒకే ఒక్క జనసేన కార్పొరేటర్‌గా రమేష్ ప్రత్యేక ముద్ర
- జన సమస్యలపై కౌన్సిల్‌లో ఒంటరి గళం
- వివరణతో కూడిన విమర్శలు, ఆధారాలతో కూడిన ఆరోపణలు
- మున్సిపల్ అధికారుల నిర్లక్ష్య తీరుపై నిరంతర ప్రశ్నల వర్షం
- మూడేళ్ళ పూర్తిపై 38వ డివిజన్ జనసేన కార్పొరేటర్ మలగా రమేష్ అభినందనలు వెల్లువ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగర పాలక సంస్థ పాలక మండలి ఏర్పాటై మూడేళ్ళు పూర్తి అయ్యింది. కౌన్సిల్‌లో అధికార పార్టీ వైసిపి కార్పొరేటర్ల బలగం పెద్దది. కొద్ది మంది అయినా టిడిపి కార్పొరేటర్లు కౌన్సిల్‌లో ప్రతిపక్ష పాత్ర గట్టిగానే పోషిస్తు న్నారు. కాని ఒకే ఒక్కడిగా కౌన్సిల్ లో అడుగు పెట్టిన జనసేన పార్టీ 38వ డివిజన్ కార్పొరేటర్ మలగా రమేష్ పార్టీలకు అతీతంగా ప్రజాధారణ పొందారు. కౌన్సిల్‌లో ప్రజల మనిషిగా నిత్యం జనం సమస్యలపై గళం వినిపించారు. మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యపు తీరును ఎండగడుతూ నిరంతరం వారిపై ప్రశ్నల వర్షం కురిపించారు. 38వ డివిజన్‌కే డివిజన్‌కే పరిమితం కాకుండా ఒంగోలు నగర అభివృద్ధి, కాలనీల్లో సమస్యలపై కౌన్సిల్‌లో నిరంతర పోరు కొనసాగించారు. అధికార పార్టీ కార్పొరేటర్ల బలగాన్ని తన తూటాలాంటి మాటలతో ముక్కున వేలేసుకునేలా చేశారు. వివరణతో కూడిన విమర్శలు, ఆధారాలతో కూడిన ఆరోపణలను సంధిస్తూ కౌన్సిల్‌లో అధికారులకు ముచ్చెమటలు పుట్టిస్తూ జనం మెచ్చే కార్పొరేటర్‌గా మలగా రమేష్ నిలిచిచారు. మూడేళ్ళ కార్పొరేటర్‌గా పూర్తి చేసుకున్న సందర్భంగా రాజకీయాలకు అతీతంగా మలగా రమేష్‌కు అభినందనలు వెల్లువెత్తాయి.

## గ్రామాలన్నీ తెలుగుదేశం వైపే

- ముత్తుముల సమక్షంలో టీడీపీలోకి కొనసాగుతున్న వలసలు
- వైసీపీని వీడి టీడీపీలో చేరిన జేసీ అగ్రహారం పంచాయతీకి చెందిన 250 మంది వైసీపీ కార్యకర్తలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలోని గ్రామాలకు గ్రామాలు అధికార వైసీపీ పార్టీకి గుడ్ బై చెపుతూ తెలుగుదేశం పార్టీలోకి క్యూలు కడుతున్నారు. సోమవారం సాయంత్రం గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ ఇన్ఛార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో బెస్తవారిపేట మండలంలోని జేసీ అగ్రహారం పంచాయతీకి చెందిన మాజీ సర్పంచ్ బత్తుల గంగయ్య యాదవ్ ఆధ్వర్యంలో జేసీ అగ్రహారం, పాత మల్లాపురం, కొత్త మల్లాపురం గ్రామాలకు చెందిన యాదవ సామాజిక వర్గానికి చెందిన సుమారు 250 మంది వైసీపీని పార్టీని వీడి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

ఈ సందర్భంగా అశోక్ రెడ్డి టీడీపీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో బెస్తవారిపేట మండలంలో టీడీపీ జనసేనల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న అశోక్ రెడ్డికి అత్యధిక మెజార్టీ తీసుకొచ్చేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపిని వీడి టీడీపీలో చేరిన వందలాది మంది కార్యకర్తలు, మండల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఈసి మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలి: కలెక్టర్

**మొదటి పేజీ తరువాయి** సంబంధించిన ప్రింటర్, పబ్లిషర్ పేర్లు చిరునామాలు లేకుండా కరపత్రాలను, పోస్టర్స్ ను ముద్రించరాదని, ఈ విషయాన్ని కచ్చితంగా ప్రింటర్స్ గుర్తించుకోవాలని, ఏ ప్రింటర్ అయినా ఈ నిబంధనలను అతిక్రమిస్తే ప్రింటింగ్ ప్రెస్ లైసెన్సు రద్దు చేయడంతో పాటు తగిన చర్యలు తీసుకోబడతాయన్నారు. ఎన్నికల పోస్టర్స్, కరపత్రాలు ముదలైన వాటిని ప్రచురించే ప్రింటర్స్ ఎన్నికల కమీషన్ నిర్దేశించిన అపెండెక్స్ -ఏ, అపెండెక్స్- బి ప్రొ ఫార్మాలో డిక్లరేషన్ సమర్పించాల్సి వుంటుందన్నారు. ఎన్నికల ప్రచార సామాగ్రిని ముద్రించిన తరువాత 3 రోజుల్లో ముద్రణకు సంబంధించిన వివరాలను ఎన్నికల విభాగానికి సమర్పించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, ప్రింటర్స్‌కు సూచించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల్ క్రిష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీలత, ప్రింటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రాజు, సెక్రెటరీ శ్రీధర్, ప్రింటర్స్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## రాత్రి పూట ఈ 5 వాడితే పురుషుల ముఖంపై బ్లాక్ హెడ్స్, మొటిమలు మాయం ..!

అందం స్త్రీ, పురుషులకు సాధారణం. మహిళల కంటే పురుషులు అందం పట్ల తక్కువ ఆసక్తి చూపుతారు. అందం, అయితే, ఎటువంటి హాని లేకుండా ముఖాన్ని రక్షించడం చాలా కష్టం మహిళలతో పోల్చితే, పురుషుల చర్మం కొంచెం మందంగా ఉండటంతో వీరి చర్మ సంరక్షణ తప్పనిసరి.

మహిళల చర్మం కంటే పురుషుల చర్మం కొంచెం కఠినంగా ఉండటం వల్ల మొటిమలు, మచ్చలను ఎప్పటికప్పుడు తొలగించడం ఉత్తమం. కానీ, మొటిమలు మరియు బ్లాక్ హెడ్స్ లేకుండా పురుషుల చర్మ సౌందర్యం ఎలా సాధ్యం అవుతుంది. దీన్ని సులభంగా తొలగించు కోవచ్చు. మీ ఇంట్లో ఉండే ఈ 5 అంశాలు మాత్రమే సరిపోతాయి. ఆ 5 ముఖ్యమైన పదార్థాలు ఇక్కడ ఉన్నాయి మరియు వాటితో మీరు ఎలా ప్రయోజనం పొందాలో తెలుసుకుందాం.

చర్మ సంరక్షణ

మీరు శిశువుగా ఉన్నప్పుడు మన చర్మం చాలా మృదువుగా ఉంటుంది. మనం పెద్దయ్యాక వీటి స్వభావం కష్టతరం అవుతుంది. ఇది స్త్రీ, పురుషులకు కొద్దిగా భిన్నంగా ఉంటుంది. కానీ, ముఖం మీద సంభవించే సమస్యలు అన్నీ ఒకటే.

గమనిక 1

మీ చర్మం ఎల్లప్పుడూ మెరుస్తూ ఉండాలంటే ఈ చిట్కా ఉపయోగించండి. అందుకోసం కావలసినవి ...

నారింజ 2 టేబుల్ స్పూన్లు

అలోవెర జెల్ 2 టేబుల్ స్పూన్లు

ఎలా ఉపయోగించాలి: -

అలోవెర లీఫ్ తీసుకుని దాని రసం విడిగా తీసుకోండి. తరువాత దానితో నారింజ రసం కలపండి,ఆ తర్వాత ముఖం మీద రాయండి. మీరు 15 నిమిషాలు అలాగే ఉంచి ఆ తర్వాత ముఖం శుభ్రం చేసుకోవాలి. ఇలా చేస్తే, ముఖం మీద మొటిమలు మరియు బ్లాక్ హెడ్స్ రాకుండా మీరు అందంగా ఉంటారు.

గమనిక 2

మీ నల్లని చర్మ రంగును తెల్లగా చేసుకోవడానికి పాలు మరియు నిమ్మకాయను ఉపయోగించ టానికి ప్రయత్నించండి. 1 టీస్పూన్ పాలలో 1 టీస్పూన్ నిమ్మరసం కలిపి ముఖానికి మసాజ్ చేయండి. 20 నిమిషాల తర్వాత ముఖం కడుక్కోవాలి.

గమనిక 3

ముఖం మీద మొటిమలు మరియు నూనెను వదిలించుకోవడానికి ఒక సాధారణ మార్గం ఉంది. దీనికి కావలసినవి ..

ఉసిరికాయ రసం 2 స్పూన్

1 టేబుల్ స్పూన్ తేనె

ఎలా ఉపయోగించాలి: ఉసిరికాయ పై తొక్క తీసి, దానిని తురుమి, అందులో నుండి రసం పిండి వేయండి. దానికి బదులుగా గూస్బెర్రీ పౌడర్ను కూడా ఉపయోగించవచ్చు. తరువాత దీనితో తేనె కలపండి మరియు ముఖం మీద పూయండి మరియు 15 నిమిషాల తరువాత నీటితో ముఖం కడగాలి.

గమనిక 4

పురుషుల ముఖాన్ని త్వరగా అందంగా తీర్చిదిద్దడానికి పెరుగు మాత్రమే సరిపోతుంది. అవును, 2 టేబుల్ స్పూన్ల పెరుగు తీసుకొని 1 టేబుల్ స్పూన్ పసుపు పొడి వేసి ముఖానికి రాయండి. 20 నిమిషాల తర్వాత ముఖాన్ని నీటితో శుభ్రం చేసుకోండి. ఇలా చేయడం వల్ల ముఖం ఎప్పుడూ మరింత ప్రకాశవంతంగా ఉంటుంది.



గమనిక 5

మీ ముఖాన్ని మృదువుగా మరియు ప్రకాశవంతంగా చేసే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. దీన్ని తయారు చేయడానికి అవసరమైన పదార్థాలు ...

1 టేబుల్ స్పూన్ నిమ్మరసం

పెరుగు 2 టేబుల్ స్పూన్లు

1 టేబుల్ స్పూన్ నారింజ రసం

ఎలా వేసుకోవాలి

నారింజ మరియు నిమ్మరసం బాగా కలపండి. తరువాత పెరుగు వేసి బాగా కలిపిన తర్వాత ముఖం మీద రాయండి. 20 నిమిషాల తరువాత, ముఖాన్ని చల్లటి నీటితో శుభ్రం చేసుకోండి.

## గంగమ్మ గుడి నిర్మాణానికి దారపనేని విరాళం



పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు కోడిగుడ్లపాడు గ్రామ పంచాయతీ పరిధిలోని జంగాలపల్లి గ్రామంలో గంగమ్మ తల్లి దేవస్థాన నిర్మాణానికి కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ రూ.1,1,016 విరాళం ప్రకటించారు. ఈ మేరకు పామూరులోని ఏఎంసీ క్యాంపు కార్యాలయంలో గుడి నిర్వాహకులకు విరాళాలకు సంబంధించిన బ్యాంకు చెక్కును గుడి కమిటీ నిర్వాహకులైన మానం వెంగయ్య, చెనిగల వెంకటరత్నం, చెనిగల రవి, మానం వెంగళరావులకు అందజేశారు. గుడి నిర్మాణానికి భూరి విరాళం అందజేసిన దారపనేనిని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కవులూరి కాజా రంతుల్లా, షేక్.చిన హజరత్, షేక్. పత్తు మస్తాన్, దారపనేనీ నర్సింలు, మట్లే రాహుల్ యాదవ్, వైఎంకె రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వాణిజ్య వాహనాలపై రాజకీయ పోస్టర్లు, స్టిక్కర్లు తొలగించాలి



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ ఉత్తర్వుల మేరకు ఉప రవాణా కమీషనర్ ఆర్.సుశీల మాట్లాడుతూ జిల్లాలోని వాణిజ్య వాహనాల యజమానులకు, డ్రైవర్లు జిల్లాలో తిరుగుతున్న వాణిజ్య వాహనాల మీద రాజకీయ నాయకుల ముఖ్య చిత్రాలు, పోస్టర్లు, స్లోగన్లు, బ్యానర్లు, స్టిక్కర్లు తదితర ప్రచార సామాగ్రిని వెంటనే తొలగించాలన్నారు. అట్లు తొలగించకుండా పట్టుబడిన వాహనాలను సాధారణ ఎన్నికలు 2024 అయిన పిదప మాత్రమే విడుదల చేయడం జరుగుతుందని తక్షణం తొలగించాలన్నారు.

## ప్రజా సంక్షేమం వైసీపీతోనే సాధ్యం



కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు పాటుపడుతున్న జగనన్న వైసీపి ప్రభుత్వాన్ని ఆదరించాలని మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 2 వ వార్డు బీసీ కాలనీలో వైసీపి నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సంధర్భంగా మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ పార్టీలకు కులాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న దేశంలోనే ఏకైక ప్రభుత్వం వైసీపి అని తెలియజేశారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వేల్పుల వెంకటేశ్వర్లు, శ్రీరామ్ సతీష్, దేవరాజ్, డి.సత్యవతి, రాష్ట్ర మెడికల్ బోర్డు మెంబర్ డాక్టర్ పేరుగు మురళీకృష్ణ, రాష్ట్ర మహిళా కార్యదర్శి తమ్మినేని సుజాత,వైస్ చైర్మన్ మాణిక్యరావు, మున్సిపల్ కో ఆప్షన్ గూడూరు అబ్రహం లింకన్, నాయకులు పులి శ్రీనివాసులు రెడ్డి, టౌన్ యూత్ అధ్యక్షులు డాక్టర్ నాయబ్ రసూల్, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, పిల్లి లక్ష్మీనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# వడ దెబ్బ - నివారణపై అవగాహన





ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రభుత్వ వైద్య కళాశాల యన్.ఎస్.ఎస్. విభాగం ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఏడుకొండల రావు సహకారంతో మెడికల్ విద్యా ర్థులు, ముంగమూరు డొంక పట్టణ ఆరోగ్య కేంద్ర పరిధిలోని వడదెబ్బ నివా రణ గురించి సోమవారం వివిధ రకాల కార్యక్రమాలు చేపట్టడం జరిగినది. మొదటగా ముంగమూరు డొంక పట్టణ ఆరోగ్యకేంద్రం నుంచి శివప్రసాద్ కాలనీ చివరివరకు వడదెబ్బ లక్షణాలు గుర్తించడం ఎలా నివారణ గురించి సుమారు డెబ్బయి మందికి పైగా విద్యా ర్థులు, హౌస్ సర్జన్, పోస్ట్ గ్రాడ్యుయేట్స్ స్టూడెంట్స్‌తో ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీని జిల్లా ప్రభుత్వ ఆరోగ్యశాఖ దీర్ఘ కాలిక ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ భగీరథి, యన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీ సర్ డాక్టర్ బి. తిరుమలరావు ప్రారం భించడం జరిగినది. ఆ తరువాత విద్యా ర్థులు ఒక్కక్క ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులకు ఎండాకాలంలో వడదెబ్బ రావడానికి కారణాలు గురించి , లక్షణాలు గురించి, పదకొండు నుండి మూడు గంటల మధ్య బయట తిరగకూడదని, దాహం వేయకపోయిన నీరు తీసుకోవాలని అవహగానా కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో పామ్ ప్లేట్స్ - కరపత్రం కూడా అందరికి ఇవ్వటం జరిగింది. దీనితో పాటు విద్యార్థులు, ఎండా కాలంలో ఏవేవి సమస్యలు వస్తాయో వాటి గురించి ప్రాఫార్మా ఉప యోగించి సర్వే కూడా చేయడం జరిగినది. దుకాణ దారులకు కూడా అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో యన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బి.తిరుమలరావు మాట్లాడుతూ 40 ఫారెన్ సెంటి గ్రేట్ కంటే ఎక్కవ ఎండ తీవ్రతకు లోనైతే వడదెబ్బ తగిలే అవకాశం ఉందని పిల్లలు, పెద్దలు వృద్దులు, గర్భిణీలు ఎక్కవ ఎండా తీవ్రతకు లోను అవుతారని గుమ్మికూడిన ప్రాంతాలలో ఎక్కవ తిరగవద్దని, ఉదయం, సాయంత్రం మాత్రమే కిటకీలు, తలుపులు తీసుకోవాలని, మధ్యాహ్నం ఎండ ఎక్కవ ఉన్నపుడు వంట విలైనంత వరకు చేయకుండ ఉంటె మంచిదని చెప్పడం జరిగినది. డాక్టర్ భగీరధి, యన్.సి.డి. ప్రోగ్రాం ఆఫీసర్ మాట్లాడుతూ మజిగ్గ, ఓ.ఆర్.ఎస్, ఇతర ఆహార పానీయాలు ఎప్పుడు ఇళ్లలో తమ దగ్గర ఉంచుకోవాలని, ఎండా తీవ్రతలోను అవ్వద్దని చెప్పటం జరిగినది.ఈ కార్యక్రములో డాక్టర్ హిమబిందు, డాక్టర్ సత్యశ్రీ, డాక్టర్ ప్రేమ, వెంకటేశ్వర్లు, రవిశంకర్, హౌస్ సర్జన్లు, డాక్టర్ అభిజిత్, డాక్టర్ తేజ, డాక్టర్ వినోద్, డాక్టర్ అనిల్ ఫ్లోర్టోసిస్, ఆషా వర్కర్లు పాల్గొనడం జరిగినది.

# టీడీపీ అభ్యర్థి 'ఉగ్ర ' గెలుపే నా ధ్యేయం



పామూరు, మేజర్‌న్యూస్: కనిగిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి గెలుపే నా ధ్యేయంగా పనిచేస్తానని కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ అన్నారు. పట్టణంలోని సింగల్ విండో మాజీ చైర్మన్ బైరెడ్డి జయరామిరెడ్డి నివాసంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దారపనేని చంద్రశేఖర్ మాట్లాడుతూ 2009లో ఉగ్ర ఎమ్మెల్యేగా గెలిచిన అప్పటినుండి తనకు అత్యంత సన్నిహితంగా ఉండేవారని ఈ నేపథ్యంలో కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా రెండు పర్యాయాలు బాధ్యతలు అప్ప చెప్పారన్నారు. 2019లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఉగ్రకు మద్దతుగా తన వంతు గెలుపుకు కృషి చేశానన్నారు. అదేవిధంగా 2024లో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి ఉగ్ర నరసింహారెడ్డి గెలుపు కొరకు తాను శాయశక్తుల కృషి చేస్తానన్నారు. త్వరలో ఎమ్మెల్యే అభ్యర్థి ఉగ్ర ను సంప్రదించి మండల పార్టీ ఆధ్వర్యంలో తన మిత్రబృందంతో ఆత్మీయ సమావేశం నిర్వహించి టిడిపి బలోపేతానికి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఎంపీ అభ్యర్థి మాగుంటల విజయానికి కృషి చేస్తానని తెలిపారు. మీడియా సమావేశంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు బైరెడ్డి జయరామిరెడ్డి పాల్గొన్నారు.

# విద్యతో ఏ రంగానైనా శాసించవచ్చు: ఇవి నారాయణ



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: గౌడ సామాజిక వర్గంలో ఆర్థిక బలం లేకపోయినా విద్యతో ఏ రంగానైనా శాసించవచ్చు అని కౌండిన్య ఐఏఎస్ అకాడమీ, గౌడ జన సేవా సమితి నిర్వాహకులు డాక్టర్ ఇ వి నారాయణ అన్నారు. సోమవారం ఆరంబాక గ్రామపంచాయతీ అన్నమయ్య టౌన్ షిప్ లో గుంటూరు అర్బన్ మాజీ గౌడ్ సంఘం అధ్యక్షులు పీటా సుబ్బరామయ్య ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఉద్యోగ సంబంధిత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇవి నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌడ కులంలో నీ చదువు పూర్తయిన విద్యార్థులు మంచి వ్యాపారవేత్తలుగా ఎదగాలన్న, మంచి ఉద్యోగాలు సంపాదించి జీవితంలో స్థిరపడాలన్న మా కౌండిన్య ఐఏఎస్ అకాడమీ తక్కువ ఫీజులతో వాళ్లకి శిక్షణ ఇస్తుందని ఆయన తెలిపారు. మా అకాడమీలో శిక్షణ పొందిన వారు ఉన్నత స్థాయిలో ఉన్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరుంబాక గ్రామ సర్పంచ్ కామినేని కోటేశ్వరరావు, రాష్ట్ర గౌడ సంఘం ఎగ్జిక్యూటివ్ అధ్యక్షులు వాక రామ్ గోపాల్ గౌడ్, తాత సాంబశివరావు, నాగుల నరేంద్ర, వడ్డం గుంట సుబ్బారావు, సొంటి కోటయ్య, వాక శివరామకృష్ణ, దాసరి రమణ మాస్టర్ గౌడ్ సంఘ ప్రముఖులు పాల్గొన్నారు.

# 27 కుటుంబాలు వైసీపీ వీడి టీడీపీలో చేరిక






హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లి పంచాయతీలో మన ఊరు మన ఉగ్ర కార్యక్రమంలో సీనియర్ నాయకుడు కుందరు నారాయణరెడ్డి వైసిపి పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. ఆయన వెంట హనుమంతునిపాడు మండలానికి చెందిన 27 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమానికి కనిగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కోట తిప్పల గ్రామానికి చెందిన 9 కుటుంబాలు, రసీదుపురంలో 4, తిమ్మారెడ్డిపల్లిలో 7 కుటుంబాలు, మహమ్మదాపురంలో 2 కుటుంబాలు, ముప్పాళ్లపాడు కిచ్చంపల్లికి చెందిన 5 కు టుంబాలు వైసీపీ వీడి టీడీపీలోకి చేరడం జరిగింది. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ మన సొంత మండలం నుం చి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని నమ్మకం నాకు ఉందని ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేసి తెలుగుదేశం పార్టీ గెలుపునకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో నూతనంగా కుందురు నారాయణరెడ్డి, గాయం సుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ కంది లాజరస్, ప్రముఖులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షు లు సానికొమ్మ తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షులు శ్యామల వెంక టేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య, క్లస్టర్ ఇం చార్జ్ గాయం తిరుపతిరెడ్డి, రాష్ట్ర నాయకులు దోసపాటి బ్రహ్మం గౌడ్, దోసపాటి శివకుమారి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండల వైసీపీ కన్వీనర్ మదన్‌కు సన్మానం



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: 2019 సంవత్సరంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం ఎలా పనిచేసి పార్టీని గెలిపించుకున్నాము. అదేవిధంగా 2024 కూడా పార్టీని మరోసారి కూడా గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మండల క్రిస్టియన్ మైనార్టీ అధికారి ప్రతినిధి బిరుదుల ఇమ్మానుయేలు పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్ తన నివాసంలో మండల క్రిస్టియన్ మైనార్టీ అధికారి ప్రతినిధి స్వయంగా కలిశారు. ఈ సందర్భంగా ఇమ్మానియేల్ మాట్లాడుతూ ఇకనుంచి పార్టీ కార్యక్రమాల్లో తాను చులుగ్గా పాల్గొంటారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ప్రధానంగా అసెంబ్లీ ఎన్నికల్లో కొండేపి నియోజవర్గం పోటీ చేస్తున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ బాబుకు గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. మండల వైసీపీ కన్వీనర్ మాట్లాడుతూ పార్టీ కోసం ప్రతి ఒక్కరూ కార్యకర్తలు కష్టపడి పని చేయాలని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్ కు సార్వతో సత్కరించారు.

## నూతన ఎస్ఐగా ఆంజనేయులు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ముం డ్లమూరు ఎస్ఐగా ఆంజనేయులు సోమవారం ఉద్యోగ బాధ్యతలు చేప ట్టారు. ఒంగోలు వన్ టౌన్‌లో పనిచేస్తూ ఇక్కడికి బదిలీ అయ్యారు. ఇక్కడ ఎస్ఐగా పనిచేస్తున్న నాగ రాజు సిఐగా పదోన్నతి పొందారు. ఎస్ఐ ఆంజనేయులు మాట్లాడుతూ సర్వత్రిక ఎన్నికల కోడ్ అమలులో ఉందని ఎవ్వరు అయిన ఊళ్ళగించినట్లు అయితే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటుమన్నారు.

## ప్రైవేట్ పై వేటు తప్పదు అంటున్నా డి ఎం హెచ్ ఓ ఎస్ విజయమ్మ



బాపట్ల, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం జిల్లాలోని ప్రైవే ట్ ఆసుపత్రులు,క్లినిక్‌లు,ల్యాబ్ లు, స్కానింగ్ కేంద్రముల లో పని చేయుచున్న వైద్యులు, స్టాఫ్ నర్సుల వివరాలను ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ వెబ్సైట్ నందు తప్పనిసరిగా అందరి పేర్లు నమోదు చేయించుకోవాలని బాపట్ల జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ ఆదేశించారు. పై తెలిపిన విధంగా రిజిస్ట్రేషన్ చేయించుకోని సెంటర్లకు నూతన రిజిస్ట్రేషన్లు మరియు రెన్యువల్స్ నిలిపివేయబడతాయని తెలియజేశారు.

## నేడు గంగవరంలో మన ఊరికి మన శివన్న

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మంగళవారం నేడు సాయంత్రం 5 గంటలకు దర్శి ఇంచార్జ్ డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, ప్రకాశం జిల్లా ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మండలంలోని తూర్పు గంగవరంలో శ్రీ గుంటి గంగ భవాని అమ్మవారి దేవస్థానం నందు పూజా కార్యక్రమం పాల్గొన్నారు. అనంతరం తూర్పు గంగవరం, రామభద్రా పురం గ్రామంలో మన ఊరికి మన శివన్న ప్రోగ్రాం కార్యక్రమంలో పాల్గొంటారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ తూము సుబ్బారెడ్డి తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

### - మరొకరికి తీవ్ర గాయాలు



మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని రఘురాం ఆయిల్ కంపెనీ సర్వీస్ రోడ్డు నందు సోమవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో మోటార్ బైక్ నడుపుతున్న బి.జగదీష్ 24 సంవత్సరముల వయసు గల అనే వ్యక్తి మృతి చెందగా మరో వ్యక్తి జి.గోవిందరాజులుకు తీవ్ర గాయాలైన సంఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చిత్తూరు జిల్లా కుప్పం గ్రామానికి చెందిన బి.జగదీష్, జి. గోవిందరాజులు అనే వ్యక్తులు వ్యాపారం చేస్తూ ఉంటారు. సోమవారం సాయంత్రం అద్దంకి నుంచి ఒంగోలు వైపు మోటార్ సైకిల్ పైన ప్రయాణిస్తున్నారు. ఘటనా స్థలమైన మద్దిపాడు రఘురాం ఆయిల్ మిల్లు దగ్గరకు రాగానే నేషనల్ హైవే సర్వీస్ డివైడర్ను అతివేగంతో బలంగా ఢీకొనడం జరిగింది. ఈ ప్రమాదంలో జగదీష్ అనే వ్యక్తికి తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందారు. మరో వ్యక్తి అయిన గోవిందరాజులుకు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం 108 వాహనం ద్వారా ఒంగోలు ప్రభుత్వం హాస్పటల్ తరలించినట్లు స్థానిక ఎస్సై వి.మహేష్ తెలిపారు. ప్రమాదానికి కారణం అతివేగం, హెల్మెట్ ధరించి ఉన్నా కూడా హెల్మెట్ బెల్ట్ క్లిప్ పెట్టకపోవడం కారణమై అయ్యుంటుందని ఎస్సై వి.మహేష్ తెలియజేశారు.

## పెద్దిరెడ్డి చిత్రపటానికి నివాళులర్పించిన ఎస్‌టీఆర్



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: కనిగిరి తెలుగుదేశం పార్టీ నాయకులు తమ్మినేని వెంకట్ రెడ్డి తండ్రి ఫౌండరీ పెద్దిరెడ్డి దశదినకర్మలో హనుమంతునిపాడు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, కనిగిరి పట్టణ టిడిపి అధ్యక్షులు తమ్మినేని శ్రీనివాసరెడ్డి పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం నాయకులు గాయం రామిరెడ్డి, చీ కటి వెంకటసుబ్బయ్య, మాలపాటి తిరుపతిరెడ్డి తదిత రులు పాల్గొని పెద్దిరెడ్డికి నివాళులు అర్పించడం జరిగినది.

# పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం జగన్





## 6,20వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించిన కృష్ణ చైతన్య

పొదిలి, మేజర్‌న్యూస్: అర్హులకు పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దేనని గిద్దలూరు శాసన సభ్యులు, మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త అన్నా వెంకట రాంబాబు తనయుడు అన్నా కృష్ణ చైతన్య అన్నారు. సోమవారం స్థానిక 6, 20వ వార్డులో ఎన్నికల ప్రచారం సాగించారు.ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి రానున్న ఎన్నికల్లో వైసీపీని అధికారంలోకి తీసుకురావడంతో పాటు తన తండ్రి అన్నా వెంకట రాంబాబును గెలిపించాలని కోరారు. పేదలకు సంక్షేమ పథకాలు అమలు కావాలంటే సీఎం గా మరోమారు జగన్మోహన్ రెడ్డిని గెలిపించాలన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమానికి వచ్చిన కృష్ణ చైతన్యకు ప్రజలు అడుగడుగునా ఘన స్వాగతం పలికి పూల వర్షం కురిపించారు.. ఎన్నికల ప్రచారానికి వచ్చిన కృష్ణ చైతన్యకు స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర కార్యదర్శులు సానికొమ్ము శ్రీనివాస్ రెడ్డి, కేవీ రమణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గోలమారి చెన్నారెడ్డి, మండల కన్వీనర్ హనీమూన్ శ్రీనివాసరెడ్డి, పట్టణ కన్వీనర్ షేక్ నూర్జహాన్ బేగం, మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి,మాజీ ఎంపీపీ కోవెలకుంట నరసింహారావు, మాజీ జెడ్పిటిసి సాయిరాజేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి జి శ్రీను, జిల్లా కార్యదర్శి గోలమారి చెన్నారెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు గుజ్జుల సంజీవరెడ్డి,క్లాస్ వన్ కాంట్రాక్టర్ కల్లం సుబ్బారెడ్డి, శివాలయం చైర్మన్ ఎక్కలి శేషగిరిరావు, మాజీ పట్టణ అధ్యక్షులు షేక్ రబ్బానీ భాషా,ఆర్యవైశ్య నాయకులు తతా సత్యనారాయణ, మాదాలవారి పాలెం సొసైటీ అధ్యక్షులు ఆనికాళ్ళఈశ్వర్ రెడ్డి, రెడ్డి జేఏసీ డాక్టర్స్ విభాగం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్రం వెంకటరెడ్డి,మాజీ అధ్యక్షులు కొత్తపులి బ్రహ్మారెడ్డి, రాములవీడు శ్రీనివాసరెడ్డి, కొత్తూరు శీను, వైకాపా ఏరియా కోఆర్డినేటర్ సుధాకర్ రెడ్డి, సర్పంచులు అంబవరపు నారాయణరెడ్డి, రెడ్డిబోయిన సుబ్బయ్య, ఆవుల వెంకట సుబ్బారెడ్డి, ఉద్యోగుల సంఘం నాయకులు గూడూరి వినోద్ ,మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ మహబూబ్ బాషా, షేక్ మస్తాన్ వలీ, మాజీ వార్డు సభ్యులు చోటా కాసిం మైనార్టీ నాయకులు ముల్లా జాకీర్ ముల్లా హసన్ వ లిమండల సేవాదళ్ అధ్యక్షులు వర్షం ఫిరోజ్ ,మాజీ ఎంపీటీసీ షేక్ గౌసియా బేగం, షేక్ నాయబ్ రసూల్, నగర పంచాయతీ బీసీ సెల్ అధ్యక్షులు పులగొర్ల శ్రీనివాస్ యాదవ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు మల్లాపురం నరసింహులు, నగర పంచాయతీ అధికార ప్రతినిధి కోగర వెంకట్రావు , ఆరవేశ నాయకులు తాత సత్యనా రాయణ భూమా రమేష్ కొత్తూరు శీను ప్రముఖ న్యాయవాది రమణ కిషోర్ మండలపు శ్రీనివాస్ రెడ్డి, ముక్కు శ్రీనివాసరెడ్డి, తాతిరెడ్డి చలమారెడ్డి, అంజిరెడ్డి పాల్గొన్నారు.

## మధుసూదన్ యాదవ్‌కు మద్దతు తెలిపిన మధుసూదన్ రెడ్డి



ఉలవపాడు, మేజర్‌న్యూస్: కందుకూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బుర్రా.మధుసూదన్ యాదవ్‌కు ఆప్యాయంగా పలకరించి స్వాగతం పలికారు. సోమవారం కరేడు గ్రామ సీనియర్ నాయకుడు మధుసూదన్ రెడ్డి సంపూర్ణ మద్దతు తెలిపారు. వైయస్సార్ సిపి సీనియర్ నాయకులు, నీటి వినియోగ దారుల సంఘం మాజీ అధ్యక్షులు లింగారెడ్డి మధుసూదన్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి స్పందిస్తూ పార్టీ కోసం పని చేసే మీలాంటి జగన్మోహన్ రెడ్డి సైనికులు పార్టీ తరపున పోటీ చేయడం సంతోషకరమైన విషయమని నా సంపూర్ణ మద్దతు మీకు అందిస్తానని ఆప్యాయంగా పలకరించి ఆత్మీయ స్వాగతం తెలిపారు.పార్టీ ఆవిర్భావం నుంచి అండగా నిలిచిన ప్రతి కార్యకర్తకు గౌరవంతోపాటు సముచిత స్థానం కల్పిస్తామని, సంక్షేమ పథకాలు,ఉపాధి అవకాశాలు అందరికీ అందే విధంగా చేద్దామన్నారు. మధుసూదన్ యాదవ్ లింగారెడ్డి మధుసూదన్ రెడ్డిని కలువటం కొరకు కరేడులోని తన నివాసంకు వస్తున్నారని తెలుసుకుని పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు స్వచ్ఛందంగా తరలి రావడం విశేషం. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు పరంధామ రెడ్డి, కృష్ణారావు, కసుకుర్తి సుబ్బారావు, పోకూరి వినయ్, దాచూరి వెంకారెడ్డి, ఆలుచూరి రామకోటా రెడ్డి, పాలేటి. బ్రహ్మయ్య, ఆవుల యానాది, నాంచార్లు, సవరం వెంకట్రావు, వలీ సాహెబ్, దారా శ్రీను వాయల అంజి, వాయల సుబ్బులు, పీతా శ్రీను, బత్తుల వెంకట రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఓటర్ ఓటు హక్కును వినియోగించుకోవాలి



పొదిలి, మేజర్‌న్యూస్: స్థానిక తహసీల్దార్ మహమ్మద్ జియా మండలంలోని ఓట ర్లు అందరు తమ ఓటు హక్కును శాంతి యుతంగా వినియోగించుకోవాలని తహసీల్దార్ మహమ్మద్ జియా కోరారు.పొదిలిలోని మండలంలోని కంభాలపాడు పంచాయతిలోని పొతవరం గ్రామంలో సోమవారం సాయంత్రం నిర్వహించిన ఓటర్ల అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తహసిల్దార్ మహమ్మద్ జియా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మహమ్మద్ జియాతోపాటు ఎస్సై జి.కోటయ్య, మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, పొదిలి రెవెన్యూ ఇన్స్పెక్టర్ కిలారి సుబ్బారావు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం: ఉగ్ర నరసింహారెడ్డి



కనిగిరి, మేజర్‌న్యూస్ : తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని పట్టణ టీడీపి అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులురెడ్డి అన్నారు. సోమవారం టీడీపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ 20 వ వార్డులో సూపర్ సిక్స్ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ వైసీపి పాలనలో నిత్యవసరాలు, గ్యాస్, డీజిల్, పెట్రోలు, ఆర్టీసి, విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై తీవ్ర భారం మోపారని తెలిపారు. రాష్ట్రంలో అరాచకాలు, అక్రమాలు, అవినీతి తప్పా అభివృద్ధి సూన్యమని తెలిపారు. టీడిపి అధికారంలోకి వస్తే నిరోద్యుగులకు నెలకు 3 వేలు నిరుద్యోగ భృతి, ప్రతి రైతుకు ఏటా 20 వేలు సాయం, ప్రతి స్త్రీకి నెలకు 1500, మహిళలకు ఉచితబస్సు ప్రయాణం ,స్కూల్ వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి 15 వేలు, ప్రతి ఇంటికి ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటేసి ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపి నాయకులు షేక్ ఫిరోజ్, కె.శ్రీనివాసులు, మిన్ను తిరుపాలు, బుల్లా బాలబాబు, రిజ్వాన్, దొరసాని, పార్వతి, నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాస్త్రవేత్తలకు సన్మానం



దర్శి, మేజర్‌న్యూస్: ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయపరిధిలోని ప్రకాశం జిల్లా దరిశి వ్యవసాయ పరిశోధన కేంద్రం నికి బదిలీపై వచ్చిన ప్రధాన వ్యవసాయ శాస్త్రవేత్త, డాక్టర్ పి. సంధ్యారాణిను, సస్యరక్షణశాఖ ప్రధాన శాస్త్రవేత్త సి హెచ్ వరప్రసాద్ రావులను ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం టైం స్కేల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జూపల్లి కోటేశ్వరరావు, దర్శిని యోజక వర్గం బహజన ఉద్యో గుల సంఘం ప్రతినిధులు అట్లూరి రామారావు, ఇట్లా వెంకటేశ్వర్లు, రాష్ట్ర దళిత, ప్రజా సంఘాల నాయకులు గర్నె పూడి ప్రేమ్ కుమార్, రాచపూడి మోషే, బాలికల వ్యవసాయ పాలటెక్నిక్ కళాశాల బహుజన ఉద్యోగ అధ్యాపకు లతో కలసి పుష్పగుచ్చాలతో అభినంది ంచి శుభాకాంక్షలు తెలియజేసి ఘన స్వాగతం పలికారు. డాక్టర్ సంధ్యారాణి చిత్తూరు జిల్లా తిరుపతి ఎస్వి అగ్రి కల్చర్ కళాశాల నుండి రాగా, సిహెచ్ వరప్రసాదరావు పల్నాడు జిల్లా నరస రావుపేట డాట్ సెంటర్ నుంచి బదిలీ పై వచ్చారు.ఈ సందర్భంగా జూపల్లి కోటేశ్వరరావు, అట్లూరి రామారావులు మాట్లాడుతూ దరిశి ప్రాంతం లోని సన్న, చిన్నకారు రైతాంగమునకు, బహుజన వ్యవసాయదారులకు, ఉద్యోగులకు, విద్యార్థులకు మంచి సలహాలు, సూచనల ఇచ్చి దర్శి ప్రాంత వాసుల అభివృద్ధికి కృషిచేయాలని కోరారు. కార్యక్రమంలో పాలటెక్నిక్ అధ్యాపకులు మౌనిక, సుష్మిత, ఇలియానా, ఉద్యో గులు చంద్రశేఖర్, టి.మానసలు పాల్గొన్నారు.

# తెలుగుదేశం జెండా పేదలకు అండ దండ

## - అద్దంకి నియోజకవర్గం శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్





బల్లికురవ, మేజర్‌న్యూస్: మండలంలోని గుంటుపల్లి గ్రామంలో సోమవారం అద్దంకి నియోజకవర్గం శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతనే బడుగు బలహీన వర్గాలకు సముచిత స్థానం వచ్చిందని, తెలుగుదేశం పార్టీ జెండా పేద ప్రజలకు అండదండ అని, సైకో పాలనలో అన్ని వర్గాలు,రంగాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని ఆంధ్రప్రదేశ్ స్వర్ణాంధ్రప్రదేశ్ కావాలంటే టిడిపి-బిజెపి-జనసేన కూటమి అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లినీడి గోవిందరావు, పుచ్చకాయల సుబ్బరామయ్య, కొండేటి ఇజ్రాయిల్, గొట్టిపాటి లక్షయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఐఎన్ఆర్‌కు జై కొట్టిన కందుకూరు ఆర్యవైశ్యులు

## - మూకుమ్మడిగా వైసీపీకి గుడ్ బై - ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో టిడిపిలో చేరిక

కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు పట్టణంలో ఆర్యవైశ్యులు, కందుకూరు నియోజకవర్గ టిడిపి-బిజెపి-జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావుకు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మూకుమ్మడిగా గుడ్ బై చెప్పి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పుకున్నారు. కందుకూరు పట్టణంలోని 20వ వార్డు నందావారి వీధిలో సోమవారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో చీదెళ్ల వేణుగోపాల్, గుర్రం అల్లూరయ్య ఆధ్వర్యంలో ఆర్యవైశ్యులు భారీ ఎత్తున పార్టీలోకి చేరగా, నాగేశ్వరరావు వారందరికీ సాదరంగా ఆహ్వానం పలికారు. ఆర్యవైశ్య కుటుంబాలన్నీ ఒక్కతాటిపై నిలిచి ఇంటూరి నాగేశ్వరరావు విజయానికి కృషి చేసేలా నిర్ణయం తీసుకున్నామని ఇకనుంచి తెలుగుదేశం పార్టీతోనే తమ ప్రయాణమని వేణుగోపాల్, అల్లూరయ్య తదితరులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ మీ







కుటుంబాలలో తనను ఒక సభ్యుడిగా భావించి మద్దతు తెలపడం సంతోషంగా ఉందన్నారు. మీకు అన్నివేళలా, అన్ని సందర్భాలలో పూర్తి అండగా ఉంటానని నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. ఇక శాంతిభద్రతల విషయంలో ఎలాంటి అనుమానాలు అక్కర్లేదని, అధికారంలోకి రాగానే కందుకూరును తిరిగి ప్రకాశం జిల్లాలో కలపటం ఖాయమని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, వార్డు అధ్యక్షుడు వడ్లమూడి చెంచు నారాయణ, ఆర్యవైశ్య నాయకులు కొత్తూరు వెంకట సుధాకర్, ముచ్చెల్లి ఉమామహేశ్వరరావు, కొత్త వెంకటేశ్వర్లు, కోటా కిషోర్, మోదడుగు శ్రీనివాసులు, కంకణాల వెంకటేశ్వర్లు, పబ్బిశెట్టి వరదరాజులు, మురారిశెట్టి సుధీర్, ఇస్కాల మధు, మురారిశెట్టి బాలాజీ, ఇస్కాల సురేంద్ర, వార్డు నాయకులు వలేటి వెంకటేశ్వర్లు, యోగేశ్వరరావు, గుమ్మా శివ, పట్టణ నాయకులు చిలకపాటి మధుబాబు, వడ్డెళ్ళ రవిచంద్ర, నలబోతుల మురళి, పులి నాగరాజు, షేక్ రూబీ, దారం నారయ్య, అత్తంటి శివకృష్ణ, ముప్పవరపు వేణు, మేడా మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి సాంకేతిక పోటీలలో ప్రకాశం విద్యార్ధులకు మూడు బహుమతులు

కందుకూరు, మేజర్‌న్యూస్: జాతి స్థాయిలో ఒంగోలు పేస్ ఇంజనీరింగ్ కాలేజీ గత రెండు రోజులపాటు నిర్వహించిన జాతీయ సాంకేతికగా పోటీలలో ప్రకాశం (అటానమస్) ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు రెండు విభాగాలలో ప్రథమ,ద్వితీయ స్థానాలను సాధించారని కాలేజీ అకడమిక్ ఇన్ ఛార్జి ఎస్.ఎన్.మీరావలి సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. నగదు బహుమతితో పాటు ప్రశంసా పత్రాలను( మెరిట్ సర్టిఫికేట్) తమ విద్యార్థినులు అందుకున్నారు. మూడో సంవత్సరం ఈఈఈ విద్యార్థినులు అందుకున్నారన్నారు. మూడో సంవత్సరం విద్యార్థి నులు పైథాన్ లాంగ్వేజి ఆలంబనంగా రూపొందించిన ప్రాజెక్టు ఎక్స్ పోకు ధనూష, కే.వినోద్ లు ప్రథమ బహుమతి అందుకున్నారు. రూ 2500 ల నగదును కాలేజీ నిర్వాహకులు విద్యార్థుల బృంద సభ్యుల అకౌంట్ కు జమ చేశారని మీరావలి హర్ష వ్యక్తం చేశారు. రైతులకు అవసరమైన టెక్నాలజీని వారు రూపొందించారు. మూడవ సంవత్సరం విద్యార్థులు



టీ.సౌజన్యజీ.వి. శ్రావణీలు రూపకల్పన చేసిన శాండ్ బ్యాటరీ పత్ర విశ్లేషణ( పోస్టర్) ద్వితీయ బహుమతిని పొందారన్నారు. అలాగే మెకానికల్ విభాగం విద్యార్థులు నానో రోబో టెక్నోలజీ రూపొందించిన పత్ర విశ్లేషణలో రోబో కు ద్వితీయ బహుమతి లభించింది. పి.పకీరయ్య, లావణ్య,హారికలు దీన్ని రూపొందించారని మెకానికల్ హెచ్.ఓ.డి డాక్టర్ జి పున్నా రావు వెల్లడించారు. తక్కువ ఖరీదుతో అధిక ప్రతిభను ప్రదర్శించే రోబోను చేయడం విశేషమన్నారు. ఏ పోటీలలోనైనా తమదైన నైపుణ్యంతో ప్రకాశం విద్యార్థులు సాధిస్తున్న విజయాలు తమకు గర్వంగా ఉందని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య వారిని అభినందించారు. సాంకేతిక నైపుణ్యాల మెరుగుదలకు ఆసక్తి ఉన్న విద్యార్థులు తనను సంప్రదిస్తే బాగా రాణించి జాతీయస్థాయిలో ఐ. ఐ.టి, ఎన్.ఐ.టి.టి విద్యార్థులకు దీటుగా తీర్చి దిద్దుతానని టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కే.విజయ్ శ్రీనివాస్ విద్యార్థులకు అవయమిచ్చారు.

# వైకాపా విధ్వంస పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజాగళం సభ నాంది

## ప్రజా గళానికి కదలివచ్చిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే గొట్టిపాటి



అద్దంకి, మేజర్‌న్యూస్ : వైకాపా విధ్వంస పాలనకు చరమగీతం పాడేందుకే ప్రజాగళం సభ నాంది అని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. చిలకలూరిపేట వద్ద బొప్పూడి లో జరిగిన బిజెపి తెదేపా జనసేన ఉమ్మడి కూటమి ప్రజా గళం సభకు హాజరైన అద్దంకి నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఉమ్మడి మహాసభ నభూతో నభవిష్యత్తు అన్నట్లుగా సమిష్టి కృషితో సమిష్టిగా విజయవంతం కావడం రాష్ట్రానికి శుభ సూచకమని ఆయన తెలిపారు. దాదాపుగా 100 ఎకరాలకు పైగా సభను ఏర్పాటు చేసినప్పటికీ ఆ స్థలం నిండిపోయి జాతీయ రహదారిపై 12 కిలోమీటర్ల పొడవునా ట్రాఫిక్ జామ్ కాబడి మూడు రెట్లు ప్రజలు బయటే ఉండిపోయారన్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వం పట్ల ఉన్న వ్యతిరేకతకు ఆ జన సంద్రమే సంకేతమని సాక్షాత్తు ప్రధాని వ్యాఖ్యానించడం గమనార్హమని అన్నారు. ప్రజా గళం సభ విజయంతో తాడేపల్లి ప్యాలెస్ కు బీటలు వారాయని అన్నారు. రానున్న ఐదు సంవత్సరాలు నవ్యాంధ్ర భవిష్యత్తుకు చాలా కీలకమని డబుల్ ఇంజన్ సర్కార్ తోడ్పాటుతో రాష్ట్రంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామన్నారు. రాష్ట్రానికి ప్రజలకు కేంద్రంలో మూడోసారి ఏర్పడుతున్న ఎన్డీఏ ప్రభుత్వంతో పాటు తాను కూడా అండగా ఉంటానని ప్రధాని హామీ ఇవ్వడం రాష్ట్ర ప్రజలకు ఎంతో ఊరట ఇస్తుందన్నారు. ఇదే స్ఫూర్తితో రాబోయే 57 రోజులు పనిచేసి రాష్ట్రానికి పూర్వ వైభవం కోసం కృషి చేద్దామని ప్రజాగళానికి కదిలి వచ్చిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూ ఎమ్మెల్యే ఓ ప్రకటనలో పేర్కొన్నారు.


# వైసిపి జిల్లా సంయుక్త కార్యదర్శి పాలకొల్లు వెంకటేశ్వరరెడ్డి టిడిపి తీర్ధం

సీ.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని సిఎస్ పురం పట్టణానికి చెందిన మండల సీనియర్ వైసిపి నాయకులు, వైసిపి జిల్లాసంయుక్త కార్యదర్శి పాలకొల్లు వెంకటేశ్వరరెడ్డి సోమవారం మాజీ ఎమ్మెల్యే, కనిగిరి నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సమక్షంలో



టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. సోమవారం జరిగిన కార్యక్రమంలో డాక్టర్ ఉగ్ర స్వాగతంపలికి పాలకొల్లు వెంకటేశ్వరరెడ్డికి టిడిపి కండువావేసి ప్రత్యేక అభినందన శుభాకాంక్షలు తెలిపి తెలుగుదేశంపార్టీకి మీలాంటి సీనియర్ నాయకుల సేవలు అవసరమని టిడిపి గెలుపు లక్ష్యంగా పనిచేసి భారీ మెజారిటీ సాధించడానికి సలహాలు సూచనలు ఇవ్వాలని అన్నారు. అదేవిధంగా మండలంలో అత్యంత సీనియర్ నాయకుడుగా గత 40సంవత్సరాల నుండి వివిధహోదాల్లో పనిచేసి వివాదరహితుడుగా ఉంటూ వైసీపి అభివృద్ధిలో కీలకపాత్ర పోషించిన వెంకటేశ్వరరెడ్డి వైసిపి నుండి టిడిపిలో చేరడంతో మండలంలో వైసీపీకి తీవ్ర నష్టం అని పలువురు అనుకుంటున్నారు.

# 20న మహీధర్‌రెడ్డి అభిమానుల ఆత్మీయ సమావేశం



కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు నియోజకవర్గ మానుగుంట మహీధర్ రెడ్డి అభిమానుల ఆత్మీయ సమావేశం ఈనెల 20వ తేది ఉదయం 10 గంటలకు ఎస్‌విఎస్ ఫంక్షన్ హాల్‌లోజరుగుతుందని ఆయన అభిమానులు తెలిపారు. కార్యక్రమానికి నియోజకవర్గంలోని అభిమానులు, ఎంపీపీలు, జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, మండల నాయకులు, గ్రామ స్థాయి నాయకులు, సర్పంచులు, మాజీ కౌన్సిలర్లు, వార్డు నెంబర్లు, ముఖ్య నేతలు పాల్గొనాలన్నారు.

# ఎన్నికల్లో డబ్బు, మద్యాన్ని కట్టడి చేయాలి



### జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశం

ఒంగోలు, మేజర్‌న్యూస్: సాధారణ ఎన్నికల దృష్ట్యా డబ్బులు, మద్యం, బంగారు, వెండి ఆభరణాలు, ఇతర వస్తువుల తరలింపును తనిఖీ చేసే సమయంలో వివిధ శాఖల అధికారుల మధ్య సమన్వయం కీలకమని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్ చెప్పారు. జిల్లా ఎస్.పి. పి.పరమేశ్వర్‌రెడ్డితో కలిసి సోమవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబరులో వివిధ శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎలాంటి ప్రలోభాలు, అక్రమాలు లేకుండా ఎన్నికలు సజావుగా జరగడానికి నిరంతరం అప్రమత్తంగా వ్యవహ రించాల్సి ఉందన్నారు. ముఖ్యంగా క్షేత్రస్థాయిలో తనిఖీ విధులలో ఉన్న ఎఫ్.ఎస్.టి., ఎస్.ఎస్.టి. సభ్యులకు విధులు, నిబంధనల పట్ల స్పష్టమైన అవగాహన అవసరమన్నారు. పది లక్షల రూపా యలలోపు, ఆపైన నగదును తరలిస్తున్నట్లు ఈ బృందాలు గుర్తిస్తే ఆ డబ్బులు ఎన్నికలకు సంబంధించినవా ? ఇతర అవసరాలకు సంబంధించినవా ? ఎంత మొత్తంలో గుర్తిస్తే ఏ విభాగ అధికారులకు ఆ సమాచారాన్ని తెలియజేయాలనే విషయంపై అవగాహన ఉండాలన్నారు. ఈదిశగా సంబంధిత అధికారుల వివరాలతో ఎస్.ఓ.పి. రూపొంది ంచాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. డబ్బులు, మద్యం, ఏమైనా ఇతర వస్తువులను ప్రత్యేకంగా నిల్వ చేసినట్లు గుర్తిస్తే వాటిని సీజ్ చేసి చట్టప్రకారం తీసుకోవాల్సిన చర్యలు, అనుసరించాల్సిన విధానాలను కూడా ఎస్.ఓ.పి. లో పొందుపరచాలని ఆయన స్పష్టం చేశారు. కాగా, ఎస్.ఎస్.టి., ఎఫ్.ఎస్.టి. టీములతో స్థానిక పోలీసులు సమన్వయం చేసుకునేలా చూస్తామని ఎస్.పి తెలిపారు. పట్టుబడిన డబ్బులు, మద్యం, వస్తువులను డిస్పోజ్ చేయ డంలో పోలీసు శాఖకు సంబం ధించిన విధానాలను కూడా ఈ సందర్భంగా ఆయన అధికారులకు వివరించారు. ఈ సమావేశంలో ఏ.ఎస్.పి. నాగేశ్వరరావు, డి.ఆర్.ఓ. ఆర్. శ్రీలత, డి.టి.సి. సుశీల, డి.టి.ఓ. జగన్నాథరావు, ఇన్కమ్‌టాక్స్ విభాగ జిల్లా నోడల్ అఫీసర్, జి.ఎస్.టి., ఆడిట్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# బుర్రా అరాచకాలు భరించలేక కనిగిరి ప్రజలు తిరగబడ్డారు: ఎమ్మెల్సీ



### బుర్రా శైలితో రాజకీయవాతావరణం ప్రమాదమయ్యే పరిస్థితి

### ఇద్దరు మచ్చలేని నాయకులు-రూప్‌కుమార్ యాదవ్

కందుకూరు, మేజర్‌న్యూస్: వైసిపి అభ్యర్థి బుర్రా మధుసూదన్ పెద్ద అవినీతిపరుడు. అక్రమాలు, భూకబ్జాలతో కనిగిరి ప్రజలను ఇబ్బంది పెట్టి వందల కోట్లు దోచుకున్నాడు అని ఇతని అరాచకాలు భరించలేక, మధుసూదన్‌ను ఓడించి తీరుతామని అక్కడి ప్రజలు తిరగబడడంతో, జగన్మోహన్ రెడ్డి కనిగిరిలో చెత్తను కందుకూరు పంపించారు పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి విమర్శించారు. సోమవారం కందుకూరులోని టిడిపి కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, కందుకూరు నియోజకవర్గ టిడిపి-జనసేన-బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు, నెల్లూరు డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ బుర్రా మధుసూదన్ వ్యవహార శైలి కారణంగా, కందుకూరులో రాజకీయ వాతావరణం కలుషితమయ్యే ప్రమాదం ఉంది. శాంతిభద్రతలు అదుపు తప్పుతాయి. సౌమ్యుడు, అందరివాడు, స్థానికుడైన ఇంటూరి నాగేశ్వరరావు కావాలో స్థానికేతరుడు, అక్రమార్కుడైన మధుసూదన్ కావాలో విజ్ఞులైన కందుకూరు ప్రజలు ఆలోచించి తీర్పునివ్వాలన్నారు. ఇంటూరి నాగేశ్వరరావు గత రెండేళ్ల నుంచి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ నిత్యం ప్రజల మధ్య ఉంటున్నారు. కందుకూరు నియోజవర్గ ప్రజలందరూ ఆయనకు అండగా నిలిచి ఆశీర్వదించాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో కందుకూరులో నాగేశ్వరరావు గెలుపు ఖాయంగా కనిపిస్తోంది. ఆయన చరిత్ర సృష్టించబోతున్నారు అని పేర్కొన్నారు. కందుకూరు నియోజకవర్గం లోని రెడ్డి సోదరులు కూడా ఒక్కసారి ఆలోచించాలని జగన్ చుట్టూ ఉన్న నలుగురైదుగురు రెడ్లకు తప్ప మిగతా వారికి ఆయన చేసింది ఏమీ లేదు. నా బీసీలు అంటూనే టికెట్ల విషయంలో బీసీలను నిలువునా మోసం చేశారు.

**వివాదాలకు వెళ్లేవాడినికాదు: ఇంటూరి నాగేశ్వరరావు**

ఇంటూరినాగేశ్వరరావు మాట్లాడుతూ కనిగిరిని దోచుకున్న ఘనుడు బుర్రా మధుసూదన్ అని ఆయన అవినీతిపై అక్కడి ప్రజలు కథలు కథలుగా చెప్పుకుంటున్నారు. తాను ఇన్చార్జ్‌గా వచ్చిన రెండేళ్లలో శాంతిభద్రతల పరంగా కందుకూరులో ఎలాంటి సమస్య రాలేదు. తాను వివాదాలకు వెళ్లేవాడిని కాదు. అందరితో ఫ్రెండ్లీ వాతావరణం కొనసాగించే తత్వం తనదన్నారు. వైసీపీ ప్రభుత్వంలో కందుకూరు నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యం. రోడ్లన్నీ దారుణంగా ఉన్నాయి. ఓట్ల కోసం వచ్చే వైసీపీ నేతలు, ఈ ఐదేళ్లలో ఏమి అభివృద్ధి పనులు చేశారో సమాధానం చెప్పాలి.

**ఇద్దరు మచ్చలేని నాయకులు: రూప్‌కుమార్‌యాదవ్**

నెల్లూరు పార్లమెంట్ స్థానానికి పోటీ చేయబోతున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కందుకూరు అసెంబ్లీకి పోటీ చేయబోతున్న ఇంటూరి నాగేశ్వరరావు ఇద్దరూ మచ్చలేని నాయకులు. అటువైపు పోటీ చేస్తున్న విజయసాయిరెడ్డి, మధుసూదన్ ఇద్దరు అక్రమార్కులే. ఎవరిని ఎన్నుకోవాలో ప్రజలే ఆలోచించుకోవాలి. ప్రతి ఒక్కరూ కష్టపడితేనే గెలుపు సుసాధ్యం అవుతుంది. అలాగే జనసేన, బిజెపి నేతలు కార్యకర్తలను కలుపుకొని వెళ్లాలని కోరారు. కార్యక్రమంలో కందుకూరు పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య, ఒంగోలు డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు, రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధుబాబు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి చదలవాడ కొండయ్య, రాష్ట్ర మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి కూనం నరేంద్ర, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ సలాంతదితరులు పాల్గొన్నారు.



# నవశాఖనికి నాంది టిడిపినే

### రాష్ట్ర, యువత భవిష్యత్తు టిడిపితోనే

### ప్రజాగళం సభతో వై.సి.పి నేతలలో ఓటమి భయం: గోరంట్ల



దర్శి, మేజర్‌న్యూస్: నవ శఖానికి నాంది టిడిపితోనని, రాష్ట్రం అభివృద్ధి చెందాలన్న యువతకు ఉజ్వల భవిష్యత్తు టిడిపితోనే సాధ్యం అని దర్శి టిడిపి ఇంచార్జ్ గోరంట్ల రవి కుమార్ అన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బూత్ కన్వీనర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవి కుమార్ మాట్లాడుతూ సైకో జగన్ సియం అయిన తర్వాత 72శాతం పూర్తి



అయిన పోలవరం ప్రాజెక్టను రివర్స్ టెండరింగ్ పేరుతో నాశనం చేసాడని అన్నారు. మూడు రాజధానులు పేరుతో రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారు. బొప్పిడి వద్ద జరిగిన ప్రజాగళం సభకు వచ్చిన ప్రజలను చూసి వై.సి.పి నాయకులు నేతలకు ఓటమి భయం పట్టుకుందన్నారు. మాజీ ఎమెల్యే నారపుశెట్టి పాపారావు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు తోనే సాధ్యం అన్నారు. టిడిపి హయాంలో మహిళలకు పెద్ద పీట వేశారా నన్నారు. సూపర్ సిక్స్ పథకాలు గురించి ప్రజలకు కార్యకర్తలు తెలియ చేయాలన్నారు. ఈసమావేశంలో కురిచేడు మండల పార్టీ అధ్య క్షులు పిడతల నేమిలయ్య, తెలుగు మహిళా అధికార ప్రతినిధి శోభారాణి, క్లస్టర్,యూనిట్,బూత్‌కన్వీనర్లు తెదేపా నాయకులు పాల్గొన్నారు.

# ప్రకాశం కాలనీ వైసిపి మైనార్టీ కుటుంబాలు టిడిపి తీర్థం

### - దామచర్ల సమక్షంలో పార్టీలోకి చేరిక -



ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగరంలోని 3వ డివిజన్ పరిధిలోని ప్రకాశం కాలనీ చెందిన మైనారిటీ వైసీపీ నాయకులు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. షేక్ మీరావాలి, షేక్ మహబూబబాషా, షేక్ సుభాని, షేక్ కాలీషా, షేక్ బాజీలకు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్‌గారి ఆధ్వర్యంలో టీడీపీలోకి చేరారు. వారితో పాటు వారి కుటుంబ సభ్యులు, అనుచరులు 25 మందికి జనార్ధన్ కండవాలు కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు కామేపల్లి శ్రీనివాసరావు, పఠాన్ మహమ్మద్ ఖాన్,షేక్ గౌష్ బాషా (బాబు), డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈ పెద్దాయన అందరికీ డాడీ: 'ప్రకాశం'లో విద్యార్థినీలు వేడుకలు







కందుకూరు, మేజర్‌న్యూస్: రెండు దశాబ్దాల చరిత్రలో "ఈ పెద్దాయన అందరికీ డాడీ" పేరు సాధన, దానిని నిలబెట్టుకోవడానికి అహర్నిశం కృషి చేస్తానని ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ కరస్పాండెంట్ కంచర్ల రామయ్య విద్యార్థినులకు అభయమిచ్చారు. కాలేజీ గర్ల్స్ హాస్టల్ వార్షికోత్సవ వేడుకలు విద్యార్థినులు సోమవారం ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్ నుండి బుల్లితెర యాంకర్లు, నటులు శరత్, సౌమ్యలు ఈ కార్యక్రమానికి ఆధ్వర్యం వహించారు. విద్యార్థినుల కల్చరల్ పోగ్రామ్స్ లో అడుగడుగునా వారందించిన ప్రోత్సాహం ఎనలేనిదని హాస్టల్ ఇన్‌ఛార్జి ఎస్.ఎన్. మీరావలి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒంగోలులో ప్రముఖుల సిఫార్సుతో కార్యక్రమానికి వచ్చామని, అయితే వేలాది విద్యార్థినులు హాస్టల్ ఉండటం విశేషం అన్నారు. వారు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలో కూడా సిటీ కాలేజీ విద్యార్థినులకు ధీటుగా ఉన్నాయని వారు ప్రశంసించారు. కందుకూరు లాంటి గ్రామీణ ప్రాంతంలో వేలాది విద్యార్థినులకు హాస్టల్ నిర్వహించడం అసాధారణంగా ఉందని ప్రముఖ టీ.వీ సింగర్ శరత్ యాజమాన్యాన్ని అభినందించారు. భవిష్యత్తులో "ప్రకాశం"లో నిర్వహించే కల్చరల్ ప్రోగ్రామ్స్ లో అతిథులుగా కాకుండా నిర్వహణ బాధ్యతలు స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.రామయ్య తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ వేలాదిమంది విద్యార్థినులతో ఈ కాలంలో హాస్టల్ నిర్వాహణ కష్ట సాధ్యమేనని, అయితే కష్టేఫలి సూత్రాన్ని ఇరువురి మధ్య సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగిపోతున్నామన్నారు.దీనివల్ల ఉత్తమ ఫలితాల సాధనతో పాటు, అత్యధిక శాతం విద్యార్థులకు కార్పోరేట్ ఉద్యోగాల కల్పన సంతృప్తినిస్తోందన్నారు. టెక్నికల్ డైరక్టరు డాక్టర్ కె.విజయశ్రీనివాస్ మాట్లాడుతూ హాస్టల్ విద్యారులందరికీ నూరు శాతం ఉద్యోగ కల్పనను లక్ష్యంగా పెట్టుకు న్నామన్నారు. హాస్టల్, హాస్టలెతర విద్యార్థులకు ఉద్యోగాల సాధినలో స్వల్ప తేడా ఉంటోందని అనుభవ పూర్వకంగా తెలుసుకున్నట్లు వివరించారు. ప్రస్తుత మూడో సంవత్సరం విద్యార్థినులకు 100 శాతం కార్పొరేట్ ఉద్యోగాలు సాధించగలమని ధీమా వ్యక్తం చేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్.రవికుమార్ మాట్లాడుతూ యాజమాన్య నిబద్ధత విజయాలకు మూల కారణమన్నారు. విద్యార్థినుల కోలాట నృత్యాలు సామాజిక అరాచకాలపై వేసిన నృత్య రూపకాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కరస్పాండెంట్ కంచర్ల రామయ్య ను కాలేజీ అకడమిక్ ఇన్‌చార్జ్ ఎస్.ఎన్.మీరావాలిని విద్యార్థినులు ఘనంగా సత్కరించారు. హాస్టల్ వార్డెన్లు నరసమ్మ, విజయలక్ష్మి, రాజేశ్వరిలకు విద్యార్థినులు మెమొంటోలను బహుకరించారు. నర్సింగ్ కళాశాల నిర్వాహకురాలు డాక్టర్ విజయ శ్రీనివాస్ ఇందిరా దేవి మాట్లాడుతూ సినీ సెట్టింగ్లకు దీటుగా ఓపెన్ ఆడిటోరియంలో అలంకరించి కళల పట్ల ఉన్న సత్తాను ప్రదర్శించడం అభినందనీయం అన్నారు.

## ఆటో డ్రైవర్‌పై ఆటో నగర్ వ్యక్తులు దాడి



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని నెహూనగర్ కాలనీకి చెందిన ఆటో డ్రైవర్ ఎస్‌కె మౌలాలీపై గోపాల్ నగర్‌కు చెందిన కొందరూ దాడి చేశారు. బాధితుని ఆటో గోపాల్ నగర్ వద్ద ఉన్న క్రమంలో తీసుకొచ్చుకునే క్రమంలో అన్నదమ్ములు అక్కడకు వెళ్లారు. అక్కడే ఉన్న గోపాల్ నగర్‌కు చెందిన ఆవుల సూరి, మురళి అనే వ్యక్తులు అకారణంగా మౌలాలీపై దాడి చేసి గాయపరిచారు. వెంటనే రిమ్స్ వైద్యశాలకు వెళ్లి వైద్యం చేయించుకున్నారు. నాపై దాడి గాయపరిచిన వారిపై పోలీసులు కేసు నమోదు చేసి శిక్షించాలని ఎస్కే మౌలాలి కోరారు. అకారణంగా నాపై దాడి చేశారని, నాకు వారి నుండి ప్రాణ హాని ఉందని, నాకు రక్షణ కల్పించాలని పోలీసుకు విజ్ఞప్తి చేశారు.

## బుర్రాను కలిసిన బసిరెడ్డిపాలెం వాసులు



కందుకూరు, మేజర్‌న్యూస్: వైకాపా కందుకూరు అసెంబ్లీ అభ్యర్థి బుర్రా మధుసూధన్‌యాదవ్‌తో తాము ఉంటామని గుడ్లూరు మండలం బసిరెడ్డి పాలెం అన్నారు. స్థానిక వైయస్సార్ కార్యాలయంలో కలిసిన నాయకులతో బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన పథకాలు మన గ్రామాలలో మార్పులు తీసుకురావడం జరిగింది. మీ పంచాయతీని మరింత అభివృద్ధి చేయడం కోసం పని చేస్తానని చెప్పారు. ఈకార్యక్రమంలో సర్పంచి ఎండ్లూరి డేవిడ్, ఉప సర్పంచి విఠల్ వైయస్సార్ సిపి నేతలు నరాల మాల్యాద్రి రెడ్డి, నరాల మాలకొండా రెడ్డి, వై శివరామిరెడ్డి, డి. నర్సిరెడ్డి, యన్.మాల్యాద్రి రెడ్డి, మల్లిఖార్జున రెడ్డి, సుధాకర్, మల్లి ఖార్జునరావు, పాపిరెడ్డి,వెంకట కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా తెలుగుదేశం జెండా ఎగరాలి



కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు నియోజకవర్గ టిడిపి-బిజెపి-జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు గెలుపు కోసం ఆయన సతీమణి సౌజన్య ఇంటింటప్రచారం నిర్వహించారు. సోమవారం కందుకూరు పట్టణంలోని 26 వార్డు పామూరు బస్టాండ్ వద్ద నుంచి సౌజన్య ప్రచారం మొదలుపెట్టగా, స్థానికుల నుంచి మంచి స్పందన లభించింది. ముందుగా బస్టాండ్ వద్ద గల అన్ని షాపులు, తోపుడుబండ్లు, చిరు వ్యాపారులను ఆప్యాయంగా పలకరిస్తూ ఇంటూరి నాగేశ్వరరావు ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలు పంపిణీ చేసి మహిళలు తెలిపిన సమస్యలు తెలుసుకున్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు తెలుగుదేశం పార్టీకి మద్దతు పలకాలని సూచించారు. ప్రచారంలో వార్డు అధ్యక్షుడు అత్తింటి రత్తయ్య, పట్టణ మహిళా కమిటీ అధ్యక్షురాలు ముచ్చు లక్ష్మీరాజ్యం, ప్రధాన కార్యదర్శి కల్లూరి శైలజ, వార్డు నాయకులు పాండురంగారావు, మీనాక్షి, ద్రాక్షాయణి, దామా రాంబాబు, కల్లూరి వెంకటేశ్వర్లు, పరిటాల మాధవ, ఉన్నం కొండలరావు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## తొలిరోజు 523 మంది విద్యార్థులు హాజరు

మద్దిపాడు, మేజర్‌న్యూస్: పది పరీక్షలకు 523 మంది విద్యార్థులు హాజరైనట్లు ఎంఈఓ ఆంజనేయులు తెలిపారు. తొలిరోజైనా సోమవారం ప్రశాంతంగా జరిగాయన్నారు. 542 మంది విద్యార్థులకు గాను 523 మంది హాజరవుగా 19 మంది గైర్హాజరు అయినట్లు తెలిపారు. ఆయా పరీక్ష కేంద్రాలలో అన్ని వసతులు కల్పించామన్నా రు.

# కనమర్లపూడి కుటుంబాన్ని పరామర్శించిన ఇంటూరి



కందుకూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని కనిగిరి రోడ్డులో ఆర్యవైశ్యులు కనమర్లపూడి శివరామక్రిష్ణ ఇంట్లో దొంగలు ప్రవేశించి బీభత్సం చేయడంతో పాటు దంపతులను కొట్టి గాయపరిచిన సంగతి తెలిసిందే. కాగా కందుకూరు నియోజకవర్గ టిడిపి-బిజెపి-జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సోమవారం ఆర్యవైశ్య నాయకులతో శివరామకృష్ణ ఇంటికి వెళ్లి పరామర్శించారు. జరిగిన సంఘటన గురించి వివరాలు తెలుసుకొని అక్కడ నుంచే పోలీసు అధికారులతో మాట్లాడారు. వీలైనంత త్వరగా దుండగులను పట్టుకొని శివరామకృష్ణ కుటుంబానికి న్యాయం చేయాలని, పట్టణంలో శాంతిభద్రతలకు విగ్రహతం కలగకుండా చూడాలని గట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. శివరామకృష్ణ కుటుంబానికి అండగా ఉంటానని నాగేశ్వరరావుహామీ ఇచ్చారు. నాగేశ్వరావు వెంట ఆర్యవైశ్య నాయకులు కోట నరసింహం, చీదెళ్ల వేణు, కొత్తూరు వెంకట సుధాకర్ గుర్రం శ్రీను, గుర్రం అల్లూరయ్య, పబ్బిశెట్టి వరద రాజు, కంకణాల వెంకటేశ్వర్లు, ముచ్చెల్లి ఉమా మహేశ్వరరావు, మురారిశెట్టి సుధీర్ తదితరులు ఉన్నారు.

**మున్నలూరి శ్రీనివాని కలిసిన టిడిపి అభ్యర్థి నాగేశ్వరరావు**

కందుకూరు పట్టణంలోని పామూరురోడ్డులోని ప్రముఖ వ్యాపారి, ఆర్యవైశ్య నాయకులు మున్నలూరి శ్రీహరిని పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంభూపాల్ రెడ్డి, కందుకూరు నియోజకవర్గ టిడిపి-బిజెపి-జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు.

## వచ్చే ఎన్నికలలో వైకాపా అభ్యర్థులను గెలిపించండి: జంకె వెంకటరెడ్డి



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: వచ్చే ఎన్నికలలో మార్కాపురం నియోజకవర్గ వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు, ఒంగోలు పార్లమెంటు అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఏపీఐఐసీ చైర్మన్, ప్రకాశం జిల్లా వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షులు, మార్కాపురం మాజీ శాసనసభ్యులు జంకె వెంకటరెడ్డి కోరారు. సోమవారం మండలంలోని నాయుడుపల్లి పంచాయితీలో వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జంకె వెంకటరెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు అందిస్తున్నటువంటి, రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపడుతున్న సంక్షేమ పథకాలు మరల పేద ప్రజలకు అందాలంటే వైకాపా అభ్యర్థులను గెలిపించాలని, కావున ప్రతి ఒక్క నాయకులు కార్యకర్తలు వైకాపా అభిమానులు కుల మతాలకతీతంగా ఐకమత్యంతో కలిసిమెలసి సైనికులలా పనిచేసి ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిలను రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల కొండయ్య, జేసిఎస్ కోఆర్డినేటర్ పొందుగుల శ్రీనివాసరెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు పోరెడ్డి చెంచిరెడ్డి, రమణారెడ్డి, రఫీ, వైకాపా నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మతోన్మాద బీజేపీని ఓడించండి: కె.ఉమామహేశ్వరరావు



ఒంగోలు, మేజర్‌న్యూస్: సిఐటియు జిల్లా ఆఫీసు బేరర్ల సమావేశం ఒంగోలు సిఐటియు ఆఫీసు నందు కాలం సుబ్బారావు అధ్యక్షతన జరిగింది. కె.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ మోదీ ప్రభుత్వ కాలంలో ఉద్యోగులకు, కార్మికులకు, ప్రజలకు వ్యతిరేక చట్టాలు తీసుకు రావటం జరిగింది. 44కార్మిక చట్టాలు రద్దుచేసి 4లేబర్ కోడ్లు వచ్చాయి. 2019 మోటార్ వెహికల్ చట్టం, 2020 విద్యుత్ చట్టం, హిట్ అండ్ రన్ చట్టం, ఉపాధి హామీని నిర్వీర్యం చేసే విధానం, సిఎఎ, ఎలక్ట్రోరల్ బాండ్లు ,ధరల పెరుగుదల, ఫెడరల్ వ్యవస్థను నాశనం చేయటం తదితర విషయాలలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయటంలో వైఫల్యం ఉంది. అలానే రైతులకు మద్దతు ధర కల్పించటంలో రైతులకు ఇచ్చిన హామీ తుంగలో తొక్కింది. ఈ నేపథ్యంలో కేంద్రంలో మతోన్మాద బిజెపిని ప్రజలందరూ వ్యతిరేకించాలని ఉమామహేశ్వరరావు పిలుపు నిచ్చారు.ఈసమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి యం.రమేష్, సిఐటియు జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు జివి కొండారెడ్డి, బంకా సుబ్బారావు, జివి రాగయ్య, పిసి కేశవరావు, ఈదర అన్నపూర్ణ, పారా శ్రీనివాసరావు, తాండవ రంగారావు, డికెయం.రఫీ, టి.మహేష్, చిరంజీవి, పి.ఆంజనేయులు, టి.ఆవులయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీకి షాక్



పామూరు, మేజర్‌న్యూస్: టిడిపిని భారీ మేజరిటితో గెలిపించేందుకు ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని కనిగిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి అన్నారు.టిడిపి మండల అదక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు అధ్వర్యంలో ఇనిమెర్ల గ్రామంలో సోమవారం రాత్రి 70 కుటుంబాలు వైసిపి వీడి టిడిపిలో చేరారు. వారికి ఉగ్ర కండువా వేసి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ టిడిపిని భారీ మెజారిటీతో గెలిపించేందుకు ప్రజలందరూ సిద్ధంగా ఉన్నార న్నారు.కష్టాల్లో ఉన్న రాష్ట్రాన్ని గట్టెక్కించాలంటే నారా చంద్ర బాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వాల్సిందే అన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టించేందుకే తాను ప్రత్యక్ష రాజకీయంలోకి వచ్చానని తనను ఆశీర్వదించి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు,బొల్లా నరసింహారావు, సయ్యద్ అమీర్ బాబు, యర్రి కోటిరెడ్డి, అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, గుంటుపల్లి శ్రీనివాసులు, నల్లబోతుల వెంకటేశ్వర్లు, బైరెడ్డి జయరామిరెడ్డి,మన్నం రమణయ్య, షేక్. గౌస్ బాషా,పిష్ రంతుల్లా పాల్గొన్నారు.

## యడవల్లి సమీపంలో విషాదం










పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని యడవల్లి గ్రామ సమీపంలో నీటి గుంటలో పడి ఇరువురు బాలురు మృతి చెందారు. మృతి చెందిన ఇద్దరు బాలురు ఈత సరదా కోసమని వెళ్లి ప్రమాదవశాత్తు గుంటలో పడి చనిపోవడం జరిగింది. ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాలనుపోలీసులు బయటకు తీశారు. వివరాల్లోకెళ్తే పెద్ద దోర్నాల చెందిన ఇందిరా నగర్ కు చెందిన ప్రసాద్ కుమారుడు అంజి(12) లాలు కుమారుడైన వలి (8) ఆదివారంరోజున మధ్యాహ్నం ఈత కొట్టేందుకు యడవల్లి సమీపంలోని బలిజపల్లి వెళ్లే దారిలో కొండ వద్ద ఈత కొట్టేందుకు వెళ్లారు. క్వారీ గుంట ఎక్కువ లోతుగా ఉన్నందువల్ల ఈత కొట్టేందుకు చేతకాకఇరువురు మరణించి నట్లు పెద్ద దోర్నాల ఎస్సై అంకమ్మరావు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## టీడీపీలో చేరిన యువ నాయకుడు మేడా



కందుకూరు, మేజర్‌న్యూస్: వైసిపి పార్టీ జిల్లా ప్రచార కమిటీ కార్యదర్శి మేడా మల్లికార్జున ఆ పార్టీకి రాజీనామా చేసి కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కందుకూరు నియోజకవర్గ టిడిపి జనసేన, బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో పార్టీలో చేరారు. మేడా మల్లికార్జున ఆధ్వర్యంలో 15 కుటుంబాల వారు వైసీపీ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు.పార్టీలో చేరిన వారందరికీ నాగేశ్వరరావు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ యువకుడు మేడా మల్లికార్జున కు పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందని, పట్టణంలోని పాత, కొత్త నాయకులు అందరూ కలిసి సమిష్టిగా పనిచేసి పార్టీ విజయాన్ని కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే నారా చంద్రబాబు నాయు డు ముఖ్యమంత్రిగా ఉంటేనే సాధ్యమ వుతుందని, ఇంటూరి నాగేశ్వరావు ను ఎమ్మెల్యే గెలిపించడానికి తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, నియోజకవర్గ ఐటిడిపి అధ్యక్షుడు షేక్ మున్నా, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు సవిడిబో యిన వెంకటకృష్ణ నాయకులు పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన చిన్న హనిమిరెడ్డి



బల్లికురవ, మేజర్‌న్యూస్: నరసరావుపేటలోని శశిధర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు అనారోగ్యంతో చికిత్స పొందుతున్న బల్లికురవ మండలం ఉప్పుమాగులూరు గ్రామానికి చెందిన ఒంటరి చిన్న యేసును సోమవారం అద్దంకి నియోజకవర్గం వైసీపీ శాసనసభ అభ్యర్థి పానెం చిన్న హనిమిరెడ్డి పరామర్శించారు. అలాగే కొణిదెన గ్రామానికి చెందిన షేక్ బ్రహ్మం వలి సతీమణిని పరామర్శించారు. వీరి వెంట బల్లికురవ మండల వైఎస్ఆర్సీపీ నాయకులు తదితరులు ఉన్నారు.

## ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు

చీరాల, మేజర్ న్యూస్: పదో తరగతి పరీక్షలు సోమవారం నుంచి ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. చీరాలలో 11కేంద్రాలలో పదో తరగతి పరీక్షలు రాసేందుకు అధికారులు సిద్ధం చేయగా పరీక్షా సమయానికి గంట ముందేగానే విద్యార్థుల వారి తల్లిదండ్రులతో కలిసి పరీక్షా కేంద్రాల వద్దకు చేరుకున్నారు. పోలీసులు కేంద్రాల వద్ద బందోభస్తు చేస్తూ విద్యార్థుల గుర్తింపు కార్డులను పరిశీలించి, పరీక్షా కేంద్రాలలోకి అనుమతినిచ్చారు. ఆయా పాఠశాలల విద్యార్థులు పరీక్షా కేంద్రాల వద్దకు విద్యార్థు లతో కలిసి చేరుకుని, అవసరమైన సూచనలు, సలహాలు అందజేశారు.




## పేదల వైద్యసేవకే నోవా హాస్పటల్

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: మెరుగైన వైద్య సేవలను పేదలకు అందించేందుకే నోవా హాస్పటల్ ప్రారంభించడం అభినందనీయమని జాషువా డానియేల్ కొనియాడారు. స్థానిక ప్రసాద్‌నగర్‌లో సోమవారం నోవా హాస్పటల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా జాషువా డానియేల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ నోవా అజయ్ కుమార్ మాట్లాడుతూ వైద్య కోసం పేద వర్గాల ప్రజలకు కార్పోరేట్ వైద్యం అందించేందుకు నోవా హాస్పటల్‌ను ప్రారంభించామని అన్నారు. ఏసుక్రీస్తు ప్రేమే మార్గంగా, ఏసుక్రీస్తు త్యాగమే గమ్యంగా ఏసుక్రీస్తు బిడ్డలుగా ఒక క్రైస్తవ సేవ పరిచర్య భారం కలిగి హాస్పటల్ ను ప్రారంభించడానికి ప్రభువు సహాయం చేశారని గుర్తు చేసుకున్నారు. అన్ని రకాల వైద్య సేవలు నోవా హాస్పటల్‌లో అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటాయన్నారు. డాక్టర్ ఫీజు ఉండదని అన్ని రకాల వైద్య సేవలకు 50 శాతం రాయితీ ఉంటుందని తెలిపారు. ప్రతీ నెలలో ఒక రోజు ఉచితంగా షుగర్ పరీక్షలు చేస్తామని, ఆ రోజు హాస్పటల్‌లో ఉచితంగా అల్పాహారం అందజేస్తామని అన్నారు. నాణ్యమైన వైద్యం కోసం ప్రజలు నోవా హాస్పటల్‌కు వచ్చి వైద్య సేవలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమా దేవి, ఏంజిలీనా తదితర డాక్టర్లున్నారు.



## కామర్స్ అధ్యాపకులకు శిక్షణ

ఒంగోలు, మేజర్‌న్యూస్: స్థానిక డిఎస్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో సోమవారం నుండి శుక్రవారం దాకా ప్రకాశం, నెల్లూరు జిల్లాకు సంబంధించిన 41 కామర్స్ అధ్యాపకులు శిక్షణ తరగతులు మొదలైనవి. ఆంధ్రప్రదేశ్ కమిషనరేట్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ డాక్టర్ పోలా భాస్కర్ ఆదేశాల మేరకు రాష్ట్రంలో అన్ని నోడల్ రిసోర్సెస్ సెంటర్లో ఈ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అన్ని కళాశాల ప్రిన్సిపాల్, నోడల్ రిసోర్సెస్ సెంటర్ కోఆర్డినేటర్లు, రాష్ట్రంలో ఉన్న కామర్స్ అధ్యాపకులు అందరూ పాల్గొని ఈ శిక్షణ తరగతులు పాల్గొన్నారు. ఈ ఐదు రోజు శిక్షణా తరగతులు అధ్యాపకులు అందరూ కామర్స్ డిగ్రీ మేజర్ సబ్జెక్టు సంబంధించినా సిలబస్, క్రెడిట్స్ వారి సబ్జెక్టు సంబంధించిన విషయాని గురించి క్లుప్తంగా తెలుసుకోవాలని కామర్స్ అధ్యాపకులు అందరకు కమిషనర్ డాక్టర్ పోలా భాస్కర్ అధ్యాపకులు సూచించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.కళ్యాణి, నోడల్ రిసోర్స్ సెంటర్ డాక్టర్ ఎన్.మంజుల భారతి పాల్గొన్నారు.



## విద్యుత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వైఖరిపై సిబ్బంది నిరసన

మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం విద్యుత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ట్రాన్స్ఫర్స్ బ్యాన్ ఉన్న సమయంలో కంపెనీ ఉత్తర్వులు ఏమీ లేకపోయినను ఆయన ఏకపక్ష ద్వారనితో ఆయన అనుకూలమైన వారికి



మ్యూచువల్ ఆర్డర్స్, యుటిలైజేషన్ ఆన్ అడ్మినిస్ట్రేషన్ గ్రౌండ్ అని ఆర్డర్స్ రకరకాలుగా ట్రాన్స్ఫర్స్ ఇస్తున్నందున మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్- 1104 ప్రెసిడెంట్ కంచర్ల మల్లికార్జునరావు, డివిజనల్ సెక్రటరీ చల్ల రవికాంత్ ఆధ్వర్యంలో విద్యుత్ యూనియన్ సిబ్బంది నిరసన తెలిపారు.

# కంట్రోల్ రూమ్‌ను పరిశీలించిన కలెక్టర్ దినేష్ కుమార్





ఒంగోలు, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సోమవారం సాయంత్రం కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏ.ఎస్.దినేష్ కుమార్, ఒంగోలు కలెక్టరేట్‌లో ఏర్పాటు చేస్తున్న కంట్రోల్ రూమ్‌ను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. కంట్రోల్ రూమ్‌లో ఏర్పాటు చేస్తున్న సోషల్ మీడియా సెల్, 24/7 కాల్ సెంటర్, కంప్లైంటింగ్ మానిటరింగ్ సెల్, రిపోర్ట్ మేనేజ్మెంట్ సిస్టం, ఎన్నికల వ్యయ విభాగాల ఏర్పాట్లను పరిశీలించి వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. కంట్రోల్ రూమ్ ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట స్వీప్ నోడల్ అధికారి రవి, కలెక్టరేట్ ఏఓ శ్రీకాంత్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పది పరీక్షలకు 584 మంది విద్యార్థులు హాజరు

కొండపి, మేజర్‌న్యూస్: సోమవారం నుంచి ప్రారంభమైన 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు మండలంలోని 11 పాఠశాలల నుంచి 584 మంది హాజరైనట్లు ఎంఈవోలు కె.సురేఖ, రామారావులు తెలిపారు. సురేఖ తెలిపిన వివరాల మేరకు 593 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 9 మంది ఆబ్సెంట్ అయ్యారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల, గురుకులం, చాణక్య జూనియర్ కళ్ళశాలలోని పరీక్ష కేంద్రాలలో విద్యార్థులు పరీక్ష రాసారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్‌లు బందో బస్త ఏర్పాటు చేశారు. తొలి రోజు పరీక్ష విద్యార్థులు ప్రశాంతంగా రాశారు.

## బధిరుల పాఠశాలకు టివి,కంప్యూటర్ బహుకరణ

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః చీమకుర్తి పట్టణంలోని ఎస్.కె.ఆర్.బదిరుల పాఠశాలకు ఏ.పి.మిడ్‌వెస్టు గ్రానైట్ ఆధ్వర్యంలో సోమవారం డిజిటల్ టి.వి.,



కంప్యూటర్లు అందజేశారు. షుమారు రూ.2 లక్షలు విలువ చేసే ఎలక్ట్రానిక్ వస్తువులు బదిరుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.అంజిరెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా అంజిరెడ్డి మాట్లా డుతూ గత 15 సంవత్సరాలుగా విద్యార్థుల భోజన ఖర్చుల నిమిత్తం నెలకు రూ.2 వేలు చొప్పున ఏపి మిడ్‌వెస్టు గ్రానైట్స్ వారు అందిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపి మిడ్‌వెస్టు గ్రానైట్ జిఎం అనిల్‌కుమార్ రెడ్డి, హెచ్.ఆర్.,అసిస్టెంట్ మేనేజరు టి.సతీష్, ఎస్.డి.మహబూబ్ భాషా, హెచ్.ఆర్.డి.కొండలరావు, ఆఫీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చీమకుర్తిలో చలివేంద్రాన్ని ప్రారంభించిన 'మారం'

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః చీమకుర్తి పట్టణంలోని పోలీస్ స్టేషన్ వద్ద ఎస్.ఎస్.సి.1985-86 పూర్వపు విద్యార్థులు ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ చలివేంద్రాన్ని పూర్వపు విద్యార్థి ఎయంసి మాజీ చైర్మన్, అద్దంకి వైఎస్సార్‌పార్టీ నియోజకవర్గ పరిశీలకులు మారం వెంకారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా



మారం వెంకారెడ్డి మాట్లాడుతూ ఎస్.ఎస్.సి.1985-86 పూర్వపు విద్యార్థుల బ్యాచ్‌లో తాను ఉండటం ఆనందంగా ఉందన్నారు. మీతో కలసి ఆనందాన్ని పంచుకోవటం చాలా సంతోషంగా ఉందన్నారు. తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు తాటికొండ వెంకట సుబ్బమ్మ, పాలడుగు కోటేశ్వరి, గొల్లపూడి వెంకట్రావు, గోపవరపు శ్రీనివాసరావు, మారం శ్రీనివాసరెడ్డి, గోనుగుంట చంద్రశేఖర్, గుద్దంటి వెంకట్రావు, షేక్ బాబా తాజుద్దీన్, ముప్పూరి రంగారావు, ముక్కెర ఏడుకొండలు, సూది శ్రీకాంత్, నల్లూరి శ్రీనివాసరావు, పతకమూరి మల్లిఖార్జున్, గోనుగుంట శ్రీనివాసరావు, బక్కా రత్నం, పి.రవి, బి.చిన్న అంకయ్య, షేక్ సుభాని, కె.వెంకటేశ్వరరావు, టి.రామోహన్, పరాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికలలో వైకాపా అభ్యర్థులను గెలిపించండి

**- ఏపీఐఐసీ చైర్మన్ జంకె వెంకటరెడ్డి**



మార్కాపురం రూరల్, మేజర్ న్యూస్: వచ్చే ఎన్నికలలో మార్కాపురం నియోజకవర్గ వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు, ఒంగోలు పార్లమెంటు అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఏపీఐఐసీ చైర్మన్, ప్రకాశం జిల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు, మార్కాపురం మాజీ శాసనసభ్యులు జంకె వెంకటరెడ్డి కోరారు. సోమవారం మండలంలోని నాయుడుపల్లి పంచాయితీ లో వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జంకె వెంకటరెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు అందిస్తున్నటువంటి, రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపడుతున్న సంక్షేమ పథకాలు మరల పేద ప్రజలకు అందాలంటే వైకాపా అభ్యర్థులను గెలిపించాలని, కావున ప్రతి ఒక్క నాయకులు కార్యకర్తలు వైకాపా అభిమానులు కుల మతాలక తీతంగా ఐకమత్యంతో కలిసిమెలసి సైనికులలా పనిచేసి ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి లను రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల కొండయ్య, జేసిఎస్ కోఆర్డినేటర్ పొందుగుల శ్రీనివాసరెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు పోరెడ్డి చెంచిరెడ్డి, రమణారెడ్డి, రఫీ, వైకాపా నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## మండలంలో పలువురిని పరమార్శించిన హనీ మీ రెడ్డి

సంతమాగులూరు, మేజర్ న్యూస్: అద్దంకి వైసిపి ఇన్చార్జిహనీమిరెడ్డి మండలంలోని పలు గ్రామాలలోని కార్యకర్తల కుటుంబాలను పరామర్శించారు కొమ్మాలపాడు గ్రామానికి చెందిన ఖాదర్ భాషా వలి ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబాన్ని పరామర్శించారు సజ్జాపురం



గ్రామానికి చెందిన ఓ సూరి రామయ్య ఇటీవల మృతిచెందగా ఆయన కుటుంబ సభ్యులను పరిమర్శించారు తంగేడి పల్లి గ్రామానికి చెందిన ధూళిపాళ్ల శివయ్య సోదరి మాణిక్యం మృతి చెందగా ఆమె దశదిన కార్యక్రమానికి హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించారు వైసీపీ నాయకులు కైపు మహేష్ రెడ్డి జడ్పీటిసి అడవి శ్రీనివాసరావు నాగు బోతురామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఎయిర్ క్రాఫ్ట్స్ ల్యాండింగ్ ట్రయల్ రన్ విజయవంతం

## స్వయంగా భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ





అద్దంకి, మేజర్ న్యూస్ : ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటీ పై ఎయిర్ క్రాఫ్ట్స్ ల్యాండింగ్ ట్రయల్ రన్ విజయవంతం అయ్యింది. అత్యవసర పరిస్థితుల్లో విమానాలు కిందకు దిగటానికి 16 నెంబర్ జాతీయ రహదారిపై కొరిసపాడు మండలం పిచికల గుడిపాడు వద్ద 4.1 కిలోమీటర్ల మేర నిర్మించిన ఎమర్జెన్సీ లాండింగ్ ఫెసిలిటీ ప్రాంతంలో సోమవారం నిర్వహించిన ఎయిర్ క్రాఫ్ట్ ల్యాండింగ్ ట్రయల్ రన్ ను భారత వైమానిక దళం అధికారులు నిర్వహించారు. ట్రయల్ రన్ విజయవంతంగా జరగటానికి సుమారు 528 రహదారిపై ఎమర్జెన్సీ లాండింగ్ ఫెసిలిటీ నిర్మించడం జరిగిందన్నారు. గత సంవత్సరం డిసెంబర్ నెలలో నిర్వహించిన ట్రయల్ రన్ విజయవంతం కాగా ఈసారి వైమానిక దళం అధికారులు నిర్వహించిన ట్రయల్ రన్ కూడా విజయవంతం అవటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ట్రయల్ రన్ నిర్వహించడం జరిగిందన్నారు. ఎస్ యు 30, హెచ్ ఏ డబ్ల్యు కే, ఏ ఎన్ 32, డోర్నియర్, ఎయిర్ క్రాఫ్ట్ లను ల్యాండ్ చేయడం జరిగిందన్నారు. ఈ ట్రయల్ రన్







మంది పోలీసులతో జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి స్వయంగా భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. ప్రయాణికులకు వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా వాహనాలను దారి మళ్లించారు. ల్యాండింగ్ ట్రయల్ రన్ విజయవంతం అయ్యేందుకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసిన జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ను వైమానిక దళ అధికారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వరదలు, భూకంపాలు, ప్రకృతి విపత్తులతో పాటు అత్యవసర పరిస్థితులలో విమానాలను ల్యాండింగ్ చేయడానికి అణువగా 16 నెంబర్ జాతీయ వలన జాతీయ రహదారిపై ప్రయాణించే వాహనదారులకు ఆటంకం కలగకుండా వాహనదారులను దారి మళ్లించడ జరిగిందన్నారు. వైమానిక దళం పోలీస్ శాఖ కలసి చేపట్టని ఈ కార్యక్రమం విజయవంతం అయిందన్నారు. దీనికి ప్రజలు, వాహనదారులు కూడా ఎంతగానో సహకరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతోపాటు వైమానిక దళ అధికారులు విజయ్ మీనన్, జెపి యాదవ్, జాయింట్ కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, వైమానిక దళ అధికారులు, అడిషనల్ ఎస్పీ వితలేశ్వర్, ఇతర వైమానిక దళ అధికారులు, పోలీస్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## రైతుకోసం మోదీ ప్రభుత్వ కృషి అజరామరం

### - డాక్టర్ ఏలూరి

మార్కాపురం, మేజర్‌న్యూస్: బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేసిందని బీజేపీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి అన్నారు. గడిచిన పదేళ్లలో ప్రధాని నరేంద్ర మోదీ గ్రామీణ ప్రాంతాల్లో అట్టడుగు వర్గాలకు సాధికారత కల్పించడంపై దృష్టి సారించారని ఇందులో భాగంగా ఎన్నో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని చెప్పారు. వందల ఏళ్ల నుంచే భారతదేశం వ్యవసాయాధారిత దేశం. లోతుగా పాతుకుపోయిన వారసత్వం కారణంగా, వ్యవసాయం, దాని అనుబంధ రంగం చాలా మందికి జీవనోపాధిగా మారిందని. అయితే కాలాలు మారినా రైతును పట్టించుకునే వారు కరువయ్యారు.. దీంతో ఆర్థికంగా చితికిపోయాడని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రైతే రాజుగా అవతరించాడని అన్నారు. దేశ జనాభాలో దాదాపు 58 శాతం మందికి వ్యవసాయం ప్రధాన జీవనాధారం అయితే, మోదీ కృషి కారణంగా వ్యవసాయ రంగంలో భారతదేశం కూడా ప్రపంచ వ్యాప్తంగా బలమైన స్థానాన్ని ఆక్రమించిందని ఏలూరి స్పష్టం చేశారు. బీజేపీ ప్రభుత్వం కృషికి ఫలితంగా ప్రస్తుతం, భారతదేశం ధాన్యం, పాలు, పప్పులు, సుగంధ ద్రవ్యాల ఉత్పత్తిలో ప్రపంచంలోనే అతిపెద్ద ఉత్పత్తిదారుగా ఉందని, అలాగే పండ్లు, కూరగాయలు, టీ, పెంపకం చేపలు, మిరప, పత్తి, చెరకు, గోధుమలు, బియ్యం, పత్తితో పాటు చక్కెర ఉత్పత్తిలో రెండవ అతిపెద్ద ఉత్పత్తిదారుగా ఉందన్నారు. వీటన్నిటి సాగులో రైతుకు తోడుగా నిలవడం వలనే నేడు అగ్రస్థానంలో ఉండగలిగామన్నారు. ముఖ్యంగా రైతులకు ఆర్థిక భద్రత కల్పించేందుకు కోట్లాది కిసాన్ క్రెడిట్ కార్డ్ (కెసిసి)లను జారీ చేయడంతోపాటు.. ఏటా ప్రతి రైతుకు 6 వేల రూపాయల ఆర్థిక సహాయం అలాగే పెద్దఎత్తున బ్యాంకుల చేత రుణాలు ఇప్పించడంలో మోదీ ప్రభుత్వ కృషి అజరామరం అన్నారు. రైతు సంక్షేమం మోదీ ప్రభుత్వం అవిశ్రాంతంగా కృషి చేసిందని ఏలూరి రామచంద్రారెడ్డి చెప్పారు.



## గోద్రెజ్ కన్స్యూమర్స్ కంపెనీలో ఉద్యోగాలు సాధించిన పేస్ పాలిటెక్నిక్ విద్యార్థినిలు

టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక డిఏ పాలిటెక్నిక్ కళాశాలలో చెన్నైకి చెందిన గోద్రెజ్ కన్స్యూమర్స్ కంపెనీ వారు ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. అందులో పేస్ కళాశాల పాలిటెక్నిక్ కళాశాల నుండి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కంపెనీ వారు మొదటగా వ్రాత పరీక్ష టెక్నికల్ టెస్ట్, హెచ్ఆర్ ఇంటర్వ్యూలు ద్వారా విద్యార్థులను ఎంపిక చేయడం



జరిగినది. ఈ ప్రాంగణం ఎంపికల్లో పేస్ పాలిటెక్నిక్ కళాశాల నుండి విద్యార్థులు ఆరుగురు సెలెక్ట్ అయ్యారు. సెలెక్ట్ అయిన విద్యార్థులకు వార్షిక ఆదాయం మూడు లక్షలు ఇవ్వటం జరుగుతుంది ఈ సందర్భంగా పేస్ పాలిటెక్నిక్ కళాశాలలో అభినందన సభ నిర్వహించారు. ఈ సభలో కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ డాక్టర్ ఎం.శ్రీధర్ ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కోటి రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగాలు సాధించుటకు అవసరమైన ట్రైనింగ్‌ను మొదటి సంవత్సరం నుండి కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పేస్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీవీకే మూర్తి, డీన్ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్స్ కే.రూపా, అక్కేష్, ప్లేస్మెంట్ ఆఫీసర్ బి.రామరాజు వర్మ, అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

## కేజీబీవిలో దరఖాస్తులకు ఆహ్వానం

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని తాళ్లూరులోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో 2024-2025 విద్యా సంవత్సరానికి సంబందించి 6వ తరగతిలో 40 సీట్లు, 7వ తరగతిలో 1 సీటు, 9వ తరగతిలో 1 సీటు, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో బైపిసి గ్రూపులో 40 సీట్లుకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ పి.సుజిత తెలిపారు. ఈనెల 13వ తేది నుండి ఏప్రిల్ 11వ తేది వరకు ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. వివరాలకు 9515838862, 9515322063 మొబైల్ నంబర్లను సంప్రదించాలని ఆమె కోరారు.

## విహెచ్ఆర్ కళాశాలలో విద్యార్థుల సృజనాత్మకతను ప్రోత్సహించేందుకు బిజినెస్ ప్లాన్ పోటీ

మార్కాపురం, మేజర్‌న్యూస్: విద్యార్థుల సృజనాత్మకతను ప్రోత్సహించేందుకు మార్కాపూర్‌లోని ఇందిరా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ బిజినెస్ ప్లాన్ పోటీని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డాక్టర్ ఉషా ఈశ్వరన్, సివిల్ ఇంజినీరింగ్ హెడ్ జె.సాయిబాబా నాయకత్వం వహించారు. విజేతలలో గొప్ప వ్యాపార ఆలోచనలతో వచ్చిన ఓ.కృష్ణ, సాయి త్రిష, కె. శ్రావణి ఉన్నారు. అధ్యాపకులు దుర్గా ప్రసాద్, నరసింహ, వాణి విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. ఈ పోటీ దాని విద్యార్థులలో ఆవిష్కరణ, వ్యవస్థాపకతను పెంపొందించడానికి కళాశాల నిబద్ధతను చూపిందన్నారు.





## టిడిపి విజయానికి కృషి చేద్దాం

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ విజయానికి మన మందరం కృషి చేయాలని తిరువీధుల శ్రీనివాసరావు ప్రజలను కోరారు.



మండలంలోని పొట్టి సుబ్బయ్యపాలెం, కఠారిపాలెం, జబ్బారుకాలనీ, దేశాయిపేటలను సోమవారం తిరువీధుల శ్రీనివాసరావు సందర్శించి, ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడారు. ఈ సందర్భంగా తిరువీధుల శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే సమర్ధవంతమైన నాయకుడు చంద్రబాబునాయుడేనని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉలవపాడు వెంకటేశ్వరరావు, గిరి, ఆదిలక్ష్మి ఆయా గ్రామాల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## తేనేటి విందులో ఎమ్మెల్యే కె.పి నాగార్జున రెడ్డి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: నగర పంచాయతీలోని గర్రెవారి వీధిలోని వైసీపీ నాయకులు గర్రె వెంకటేశ్వర్లు (చిరంజీవి) ఆహ్వానం మేరకు తేనెటి విందుకు గిద్దలూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి హాజరయ్యారు. ఈ విందులో గిద్దలూరు టౌన్ ఆర్యవైశ్య ప్రముఖులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ ఎఈగా వీర బ్రహ్మం

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: విద్యుత్ శాఖ ఎఈగా వీర బ్రహ్మం సోమవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. తాళ్లూరు నుండి ఇక్కడికి బదిలీ అయ్యారు. పదినెలలు నుండి మండలానికి ఎఈ లేరు. ఇంచార్జ్‌లతో నడుస్తుంది. ఎఈని సిబ్బంది కలసి శుభాకాంక్షలు తెలిపారు.



## కొండ మంజులూరులో ప్రత్యేక పూజలు చేసిన వైసిపి ఇన్‌చార్జి హనిమిరెడ్డి

పంగులూరు, మేజర్‌న్యూస్: అద్దంకి నియోజకవర్గ వైయస్సార్సీపి ఇంచార్జ్ పాణెం హనిమిరెడ్డి మండలంలోని కొండ మంజులూరులో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక ఆంజనేయస్వామి దేవాలయంలో పూజలు





నిర్వహించారు. స్వామి వారికి పూలమాలను అలంకరించారు. అనంతరం స్థానిక చర్చిలో ప్రార్థన చేశారు. రానున్న ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలవాలని ప్రార్థన నిర్వహించారు. అనంతరం బాపట్ల జిల్లా జనసేన పార్టీ సెక్రటరీ పని చేస్తున్న ,కొండమంజులూరు గ్రామానికి చెందిన సందిపోగు వినోద్ జనసేన పార్టీ కి రాజీనామా చేసి అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ ఇంచార్జ్ హనిమిరెడ్డి సమక్షంలో వైఎస్ఆర్సీపీ తీర్థం పుచ్చుకున్నారు. వినోద్ కు హనిమిరెడ్డి వైసిపి పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా నాయకులు జంపాని రవి, మండల కన్వీనర్ స్వయంపు హనుమంతరావు, పార్టీ నాయకులు జంపని రాజా, సర్పంచ్ చొప్పరపు ప్రభాకర్, మందా పురుషోత్తం, పలువురు వైసిపి నాయకులు ఉన్నారు.

## వైసిపి ఎస్సీ నాయకుల ఆత్మీయ సమ్మేళనం


సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పేర్నమిట్ట లింగారెడ్డి ఫంక్షన్ హాల్‌లో సోమవారం సంతనూతలపాడు నియోజకవర్గంలోని, సంతనూతలపాడు, చీమకుర్తి మండలాల ఎస్సీ నాయకుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సంతనూతలపాడు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నియమితులైన డాక్టర్



మేరుగు నాగార్జున పాల్గొని అనంతరం మాట్లాడుతూ త్వరలో జరగబోవు ఎన్నికలలో సంతనూతలపాడు నియోజకవర్గం నుండి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నన్ను ఎమ్మెల్యే అభ్యర్థిగా, బాపట్ల పార్లమెంట్ అభ్యర్థిగా నందిగం. సురేష్ ను ప్రకటించిందని ఎస్సీ సోదరులందరూ కృతనిత్యంతో కలిసికట్టుగా పనిచేసి మా గెలుపునకు కృషి చేయండి మీకు అండగా నేనుంటా అని ఎస్సీ సోదరులకు భరోసా కల్పించారు. ఈ ఆత్మీయ సమావేశానికి రెండు మండలాల ఎస్సీ సోదర సోదరీమణులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో అందరూ కలిసికట్టుగా పనిచేసే సంతనూతలపాడు నియోజకవర్గం నుండి మేరుగు నాగార్జున, బాపట్ల పార్లమెంట్ అభ్యర్థి నందిగం సురేష్‌ను గెలిపించుకుందామని ముక్తకంఠంతో అన్నారు. ఈ సమావేశంలో చీమకుర్తి జడ్పిటిసి వేమా శ్రీనివాసరావు, సంతనూతలపాడు ఎంపీపీ బుడంగుంట విజయ, ఒంగోలు కార్పొరేషన్ 41 డివిజన్ కార్పొరేటర్ తేళ్ల చంద్రశేఖర్, 42 డివిజన్ అధ్యక్షులు నూకతోటి ఈశ్వరరావు, వైసిపి నాయకులు డి.మార్క్, దమ్మాల శ్రీనివాసరావు, తేళ్ల వీరభద్రరావు, బండ్ల రోశయ్య, పాటిబండ్ల గంగయ్య, కారుమంచి నాగరాజు, అమరనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పదవతరగతి పరీక్షలు ప్రారంభం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురం జిల్లా పరిషత్ హైస్కూలు, రత్నం జూనియర్ కళాశాల కేంద్రాలలో సోమవారం పదవతరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ హైస్కూలు పరీక్షా కేంద్రంలో 221 మంది విద్యార్థులకు గాను 218 మంది విద్యార్థులు హాజరైనట్లు పరీక్షకేంద్రం ఛీఫ్ రామస్వామి, డిపార్టుమెంటల్ అధికారి బాషా తెలిపారు. అదేవిధంగా రత్నం జూనియర్ కళాశాల కేంద్రంలో మొత్తం 133 మంది విద్యార్థులకు గాను 131 మంది విద్యార్థులు హాజరైనట్లు పరీక్షకేంద్రం ఛీఫ్ చావా శ్రీనివాసులు, డిపార్టుమెంటల్ అధికారి సయ్యద్ ఖాదరవలి తెలిపారు.



# ప్రజా సమస్యలకు తొలి ప్రాధాన్యత ఇస్తా

### - వైసిపి కార్యాలయం ప్రారంభోత్సవంలో చంద్రశేఖర్





పెద్ద దోర్నాల, మేజర్ న్యూస్: సామాన్యుల కష్టాలు తెలుసు వాటి పరిష్కారం కొరకు చొరవ చూపుతానని యర్రగొండపాలెం వైసిపి అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. సోమవారం పట్టణంలో మండల నాయకుల, కార్యకర్తలతో కలిసి వైయస్సాఆర్‌సిపి పార్టీ కార్యలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ సమస్యలు పరిష్కారం కొరకు పార్టీ కార్యాలయం ఎల్లవేళలా తెరిచి ఉంటుందని ఆయన అన్నారు. పెద్దదోర్నాల మండలంలో వైయస్సార్‌సిపికి మంచి నాయకత్వ బలం ఉందని, ఆ నాయకులకు నమ్మకమైన బలగం ఉందని ఆ పట్టును నిలపెట్టుకుని జగనన్నను మళ్ళి ముఖ్యమంత్రిని చేసుకోవాలనే కసితో అందరం కలిసికట్టుగా శ్రమిద్దామన్నారు. నేడు ప్రారంభించుకున్న పార్టీ కార్యలయం వేదికగా చిన్న చిన్న పొరపచ్చలను పక్కనపెట్టి దోర్నాల మండలంలో జగనన్న జెండా సత్తా చూపుదామన్నారు.వైసిపిని ఓడించేందుకు మూడుముక్కపార్టీలు కుట్రపన్నుతున్నాయని, తెలుగుదేశం పార్టీ వాళ్ళను మళ్ళి పార్టీ కండవలు కప్పి తెలుగుదేశంలో చేరారంటు ప్రజలను బ్రమ కలిగిస్తున్నారని అన్నారు.గతంలో జరిగిన పొరపాట్లను పక్కనపెట్టి యర్రగొండపాలెం నియోజకవర్గం వైసిపి గడ్డ అని రుజువు చేద్దామని, గ్రామాలలో నెలకొన్న సమస్యల పరిష్కారంలో అందరం కలిసి చర్చించుకుందామన్నారు. తాటిపర్తి చంద్రశేఖర్ అనే నేను ఎటువంటి వివక్షకు తావివ్వనని, ఒకరు ఎక్కువ మరోకరు తక్కువ అనే బేధంగా చూడనని, నేను మీలాగా జెండా మోసిన కార్యకర్తనని తెలిపారు. రాష్ట్రంలో యర్రగొండపాలెం వైసిపి కంచుకోట అనే మాటను నిజం చేసేందుకు శ్రమిద్దామని, మన జగనన్న ప్రభుత్వం చేసిన మంచి,మన ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు మన గెలుపు దోహదపడతాయని అన్నారు. ఇటివల కాలంలో ముఖ్యమంత్రి జగనన్న పశ్చిమ ప్రాంత ఆశజ్యోతి, వరప్రసాధాయని వెలిగొండప్రాజేక్టును ప్రారంభించి జాతికి అంకితం చేయడం దోర్నాల ప్రజల, రైతన్నల అదృష్టమని అన్నారు. మన జగనన్న ఎన్నికల్లో ఇచ్చిన మ్యానిఫెస్టోను అమలు చేశారని, ప్రజలు కూడా జగనన్న ఇచ్చిన మాట తప్పడన్న విషయాన్ని గుర్తించారన్నారు. దోర్నాల మండలంలో గతం కంటే మిన్నగా ఫ్యానుగుర్తును గెలిపించేందుకు సిద్దపడాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గంటా వెంకటరమణారెడ్డి, యంపిపి గుమ్మా పద్మజ, సర్పంచ్ చిత్తూరి హారిక, జడ్‌పిటిసి లతాచంద్రకాంత్, మండల ఉపాధ్యక్షులు పరుచూరి సీతారామయ్య దర్శనం నాగయ్య ఎంపిటిసిలు కిక్కురి నారాయణ, పొందుగుల మల్లేశ్వరి, దోర్నాల ఉపసర్పంచ్ దూదేకుల రసూల్, సొసైటీ ప్రెసిడెంట్ వీ.కాశిరెడ్డి, మాజీ ఉపాధ్యక్షులు వై.వెంకటేశ్వర, వైఎస్ఆర్సిపి నాయకులు చిట్యాల వెంకటరమణారెడ్డి , అల్లు వెంకటరమణారెడ్డి, మాజి జడ్ పిటిసి అమ్మిరెడ్డి రామిరెడ్డి, ఏపి మైనార్టి ప్రధానకార్యదర్శి షేక్ అబ్దుల్ మజీద్, ఎం.రమణయ్య, మల్లికార్జునరావు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతానికి పారిశుద్ధ్య కార్మికుడికి గాయాలు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఫ్లెక్సీ బోర్డులను తొలగిస్తూ విద్యుత్ షాక్‌కు గురైన సంఘటన పట్టణంలోని హెచ్ పి పెట్రోల్ బంక్ సమీపంలో సోమవారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. అందిన సమాచారం మేరకు గిద్దలూరు నగర పంచాయతీలో తాత్కాలిక పారిశ్యుద్ధ కార్మికునిగా విధులు నిర్వహిస్తున్న కొమ్మునూరి భాస్కర్ ఎన్నికల కోడ్ అమలు అయిన సందర్భంగా పట్టణంలోని ఫ్లెక్సీ బోర్డులను తొలగించవలసిందిగా మున్సిపల్ అధికారులు ఆదేశించగా,పారిశ్యుద్ధ కార్మికుడు కొమ్మునూరి భాస్కర్ పట్టణంలోని హెచ్ పి పెట్రోల్ బంక్ సమీపంలో ఫ్లెక్సీ బోర్డులను తొలగిస్తున్న సమయంలో అక్కడే ఉన్న విద్యుత్ వైర్లకు తగలడంతో విద్యుత్ షాక్ కు గురై తీవ్ర గాయాలు అయ్యాయి.విద్యుత్ షాక్ కు గురైన కొమ్మునూరి భాస్కర్ ను స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం నంద్యాల వైద్యశాలకు తరలించారు. కొమ్మునూరి భాస్కర్ వైద్య ఖర్చులు తామే భరిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ వి శ్రీనివాసరావు తెలిపారు. భాస్కర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి - ఆవులయ్య, సీఐటీయు మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు జి.నాగయ్య, ఎం. మురళి ఫ్లెక్సీ బోర్డులను తొలగిస్తూ విద్యుత్ షాక్‌కు గురై తీవ్ర గాయాలైన పారిశ్యుద్ధ కార్మికుడు కొమ్మునూరి భాస్కర్‌ను ప్రభుత్వం అన్ని విధాల ఆడుకుని అతని కుటుంబానికి భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## ఉపాధి పనులను వినియోగించుకోవాలి



మద్దిపాడు, మేజర్‌న్యూస్: ఉపాధి పనులను సక్రమంగా వినియోగించుకోవాలని డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ బొంత అర్జున్ రావు అన్నారు. మండల పరిధిలోని అన్నంగిలో గల ఉపాధి హామీ పనులను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. కూలీలతో మాట్లాడి వారి సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఏపీడి పి.వెంకటస్వామి, ఏపీఓ ఆర్.ధనుంజయవర్మ, ఈసి. కిషోర్ కుమార్, టెక్నికల్ అసిస్టెంట్ వై.స్వాతి, బి.సోమేశ్వరరావు, సిహెచ్.హనుమాన్, ప్రసాద్, ఫీల్డ్ అసిస్టెంట్ విజయలక్ష్మి, కూలీలు పాల్గొన్నారు.



## ఎన్నికల నిబంధనల మేరకు నడుచుకోవాలి

కొండపి, మేజర్‌న్యూస్: ఎన్నికల ప్రవర్తన నియామవాళి అమలులో వున్నందున, రాజకీయ నాయకులు నిబంధనల మేరకు నడుచు కోవాలని నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆరవ కుమార్ తెలిపారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆర్వో, ఏ.ఈఆర్వో బీ.కిరణ్ కుమార్‌తో కలిసి రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అనుమతి లేకుండా రాజకీయ పార్టీలకు చెందిన ఎటువంటి ప్రదర్శనలు, సమావేశాలు నిర్వహించరాదన్నారు. అంతేకాక ఫ్లెక్సీలు, బ్యానర్‌లు, గోడ పత్రికలు వంటివి బహిరంగ ప్రదేశాలలో నిషేధం ఉన్నట్లు చెప్పారు. కార్యక్రమంలో భాగంగా కొండపి తహసీల్దార్ కార్యలయంలో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసిన్నట్లు ఏ.ఈ. ఆర్వో బీ.కిరణ్ కుమార్ చెప్పారు. ఏవైన అభ్యంతరాలుంటే, ఏవైన సంఘటనలు చోటు చేసుకుంటే వెంటనే తెలియజేయాలనీ కోరారు. ఈ కేంద్రం 24/7 అందుబాటులో ఉంటుందని తెలిపారు. కంట్రోల్ రూమ్ నెంబర్ 9032319379, ల్యాండ్ లైన్ నెంబర్ 08598 294717 కాల్ చేయాలని కోరారు.

## పలువురిని పరామర్శించిన గొట్టిపాటి రవికుమార్



బల్లికురవ, మేజర్‌న్యూస్: మండలంలోని అంబడిపూడి గ్రామంలో మట్టుపల్లి అంజయ్య ఇటీవల మృతి చెందగా సోమవారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను అద్దంకి నియోజకవర్గం శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ పరామర్శించారు. అనంతరం గ్రామ నాయకులతో కొంచెం సేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నేతలు తదితరులు ఉన్నారు.

# ఆశీర్వదించండి, కనిగిరి ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తా








## వైసిపి నుండి టిడిపిలో చేరిన మాజీసర్పంచ్ సహా 50కుటుంబాలు

### పార్టీ కండువాలు వేసి ఆహ్వానించిన ఉగ్రనరసింహారెడ్డి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: టిడిపి జనసేన బిజెపి నాయకులు సమన్వయంతో పనిచేసి నన్ను ఆశీర్వదించి భారీమెజారిటీతో టిడిపిని గెలిపించాలని కనిగిరి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అబివృద్ది చేస్తానని మాజీ ఎమ్మెల్యే, టిడిపి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రమైన సిఎస్ పురం పట్టణానికి చెందిన మాజీ సర్పంచ్ మన్నేపల్లి రమణమ్మచిన్ని, వైసిపి జిల్లా సంయుక్త కార్యదర్శి పాలకొల్లు వెంకటేశ్వరరెడ్డి సహ సుమారు 50కుటుంబాలు వైసీపీ నుండి టీడీపీలో చేరినవారికి డాక్టర్ ఉగ్ర పార్టీ కండు వాలు వేసి సాద రంగా ఆహ్వానించారు. అనంతరం మండల తెలుగుదేశం ప్రధానకార్యదర్శి మన్నేపల్లిశ్రీనివాసులు అధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఉగ్ర మాట్లాడుతూ రాష్ట్రంలో నారాచంద్రబాబునాయుడు నాయకత్వంలో టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి ప్రభుత్వం అధికారం చేపట్టడం ఖాయమన్నారు. ఈ సందర్భంగా టీడీపీలో చేరినవారిలో పట్టణానికి చెందిన మాజీసర్పంచ్ మన్నేపల్లి రమణమ్మ, వైసిపి జిల్లా సంయుక్త కార్యదర్శి పాలకొల్లు వెంకటేశ్వరరెడ్డి, యువనేత మన్నేపల్లి రవి కుమార్, మన్నేపల్లి సురేష్, తిరుమలశెట్టి కిరణ్‌కుమార్, యం.సురేష్, బోయిన మహేంద్ర, మారేళ్ళ రవికుమార్, బోయిన రాయుడు, కసీదు నారాయణ, మన్నేపల్లి నవీన్, రేనాటి వెంకటే శ్వర్లు, గుర్రం నాగూర్, సంగిశెట్టి వెంకటరత్నం, దర్శి మణికంఠ, మన్నేపల్లి తిరపతయ్య, కటికాల వెంకటేశ్వర్లు, ఇండ్ల శ్రీను, పాశం రాజేంద్ర, కె.నవీన్, యం.చిరంజీవి, వై.నరేంద్ర, మన్నేపల్లి రవి, కె.నాగులు, యం.శ్రీనివాసులు, యం.చిన రాయుడు, మన్నేపల్లి నరసింహులు, సంగిశెట్టి రమణయ్య, సంగి శెట్టి శ్రీనివాసులు, గువ్వల ధనుంజయ, రేనాటి సుబ్బారావు, మన్నేపల్లి వెంకటరత్నం, మారేళ్ళ వెంకటాద్రి, షేక్ బచ్చా, రేనాటి శ్రీనివాసులు, సయ్యద్ షరీఫ్, కొమ్మినేని నారాయణ(మిట్టపాలెం) తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉగ్రను అభిమానులు భారీగజమా లతో సత్కరించారు. ఈ కార్యక్ర మంలో డాక్టర్ ఉగ్ర, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి మన్నే పల్లి శ్రీనివాసులు, క్లస్టర్ఇంచార్జి యన్. సి.మాల కొండయ్య, సర్పంచ్ శ్రీరాం పద్మావతి, ఉపసర్పంచ్ నరసయ్య, మండల టిడిపి సీనియర్ నాయకులు బొబ్బూరి రమేష్, ఎస్సీసెల్ రాష్ట్రకార్యదర్శి దాసరిమల్లి కార్జున, మండల తెలుగురైతు అధ్యక్షుడు తులా బందుల చినగురవయ్య, పట్టణ అధ్య క్షుడు తోట చిన్న, సర్పంచ్ కామనబోయిన వెంకటస్వామి, నాయ కులు జె.లక్ష్మీదేవి, షేక్ అబ్దుల్లా, గ్రంథి హేమసుం దరం, చెరుకుపల్లె వెంకటరెడ్డి, బోయేళ్ళ నారాయణరెడ్డి, బత్తుల వెంకటాద్రి, తిరుమలశెట్టి రాము, జి.వి.రామ రాజు, పోకల మాల్యాద్రి, యస్‌యస్ఆర్, సంగిశెట్టి వెంకటేశ్వర్లు, మన్నేపల్లి కార్తీక్ నాయుడు, యం.నర సింహరాజు, చావా సుబ్బయ్య, బండారు వెంకట రామయ్య, రుసుం షాన్, పి.నారాయణరావు, పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, జనసేన, బిజెపి నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

# నారా చంద్రబాబు నాయుడుని కలసిన నూకసాని

### తన కుమారుని వివాహానికి ఆహ్వానించిన నూకసాని బాలాజీ



ఒంగోలు, మేజర్‌న్యూస్: మార్చి 28వ తేదీ ఒంగోలులోని ఏ-1 కన్వెన్షన్ హాల్లో జరగనున్న తన కుమారుని వివాహానికి తప్పక హాజరు కావాల్సినదిగా తెలుగు దేశం పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు జిల్లా ప్రజా పరిషత్ మాజీ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని ఉండవల్లి ఆయన నివాసంలో కలిసి వివాహ పత్రికను అంది ంచి ఆహ్వానించారు. నూతన వధూవరులకు శుభాశీస్సులు అందించాలని నారా చంద్రబాబు నాయుడుని ప్రత్యేకంగా కోరారు. ఎన్నికలకు కావాల్సిన సమయం ఉన్నందున తప్పనిసరిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదిస్తానని ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు.

## చంద్రబాబును కలసిన తమ్మిశెట్టి రమాదేవి



ఒంగోలు, మేజర్‌న్యూస్: తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడ్నీ టిడిపి బిసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు తమ్మిశెట్టి రమాదేవి కలిశారు. సోమవారం ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. టిడిపి గెలుపుకు శక్తివంచన లేకుండా కృషి చేయాలని చంద్రబాబు ఆమెకు సూచించారు. కూటమి అభ్యర్థుల గెలుపుకు కష్టపడి పని చేస్తున్నట్లు రమాదేవి బాబుతో పేర్కొన్నారు. కూటమి విజయం ఖాయమని రమాదేవి చంద్రబాబుతో ఆమె అన్నారు.

# సార్వత్రిక ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి

### ఎన్నికల నియమావళిని పక్కాగా పాటించాలి

### రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్



ఒంగోలు, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల నియమావళిని తూచా తప్పక పాటించి సహకారం అందించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏ.ఎస్ దినేష్ కుమార్, రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని సమావేశ హాలులో ఎన్నికల నిర్వహణ సన్నద్ధతపై అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దినేష్ కుమార్ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ త్వరలో జరుగనున్న సాధారణ ఎన్నికల నిర్వహణలో అధికా రుల పాత్ర ఎంతవుందో రాజకీయ పార్టీల నుండి కూడా అంతే సహకారం అవసరం ఉందన్నారు. ఎన్నికల సంఘంగా జారీచేసిన మార్గదర్శకాలను రాజకీయ పార్టీలు పూర్తిగా అవగాహన చేసుకొని ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తూచా తప్పక పాటించాలన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ రావడం జరిగిందని పార్టీలకు సంబంధించిన గుర్తులు, రాజకీయ పార్టీల నేపథ్యం ఉన్న పర్సన్స్‌కు సంబందించిన ఫోటోలను అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు, పబ్లిక్ ప్రదేశాలలో పూర్తిగా ఎన్నికల నిబంధనల మేరకు తొలగించడం జరిగిం దన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో ఆయా పార్టీల పాలసీల గురించి మాట్లాడుకోవచ్చు కానీ, వ్యక్తిగతంగా విమర్శలకు పాల్పడరాదని స్పష్టం చేశారు. ఎలాంటి హింసాత్మక సంఘటనలకు తావులేకుండా ఎన్నికల మార్గదర్శకాలు కచ్చితంగా అమలు జరిగేలా రాజకీయ పార్టీలు జిల్లా యంత్రాంగానికి తమ వంతు సహకారం అందించాలన్నారు. రాజకీయ పార్టీలు తమ ప్రచార సమయంలో ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు మాత్రమే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కల్గకుండా లౌడ్ స్పీకర్స్‌ను వినియోగించాలని, రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్స్ వాడరాదని, కలెక్టర్ సూచించారు. జిల్లాలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రకటనలు ఇచ్చే సమయంలో పోటీలో వున్న అభ్యర్థులు, రాజకీయ పార్టీలు తప్పనిసరిగా జిల్లాలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ ద్వారా అనుమతి తీసుకోవాల్సి వుందని కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులు, రాజకీయ పార్టీలు తమ ఎన్నికల ప్రచారంలో ర్యాలీలు నిర్వహించు కోవడానిక, వాహనాలు, తాత్కాలిక ఎన్నికల కార్యాలయ ఏర్పాటు, లౌడ్ స్పీకర్స్ ఏర్పాటు తదితర వివిధ అనుమతి కోసం సింగిల్ విండో క్లియరెన్స్ కోసం సువిధ సెల్‌ను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్, రాజకీయ పార్టీ ప్రతినిధులకు వివరించారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఓటర్ల జాబితాలో సవరణలు మార్పులు చేర్పులకు సంబంధించి క్షేత్రస్థాయిలో పారదర్శకంగా పరిశీలన నిర్వహించడం జరిగిందన్నారు.

ఓటర్లను ప్రభావితం చేసే ఏ కార్యక్రమమైనా ఎన్నికల ప్రవర్తనా నియ మావళి ఉల్లంఘనగా పరిగణించబడుతుందన్నారు. ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు అన్ని రాజకీయ పార్టీలు, పోటీలోనున్న అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించరాదని, సభలు, సమావేశాలు, వాహనాలు అన్ని ముందస్తు అనుమతి పొందాలని అన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల్ క్రిష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీలత, వైసీపీ ప్రతినిధి క్రాంతి కుమార్, బిజెపి ప్రతినిధి రాజశేఖర్, టిడిపి ప్రతినిధి ఎం. కాలేషా భేగ్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి రసూల్ బాషా, బిఎస్పీ ప్రతినిధి డి. ఎర్రయ్య, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చరిత్ర సృష్టించిన ప్రజాగళం సభ

### సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు

### టిడిపి జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీ



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రజలు ఉరిమే ఉత్సాహంతో పాల్గొని రాష్ట్రంలో రాక్షస పాలన అంతం చేయడానికి స్వచ్ఛందంగా పాల్గొని చరిత్ర సృష్టించిన సభే ప్రజాగళం సభ అని తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు & మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ అన్నారు. రాష్ట్రంలో వైసిపి పాలన అంతం కాబోతుందని సభకు వచ్చిన ప్రజల ఉత్సాహం దాన్ని నిరూపించిందని నూకసాని అన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీల జెండాలు వేరు కావచ్చు. కానీ మా అజెండా ఒక్కటేనని అదే సంక్షేమం, అభివృద్ధి, ప్రజాస్వామ్య పరి రక్షణ అని నూకసాని పునరుద్ఘాటిం చారు. టీడీపీ - బీజేపీ - జనసేన పార్టీల కూటమి అధికారంలోకి వస్తేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని నూకసాని అన్నారు. అవినీతి ప్రభుత్వాన్ని పెకిలించి మన భవిష్యత్తును అందంగా తీర్చు దిద్దుకోవాల్సింది మనమేనని అన్నారు. వైసీపీ ప్రభుత్వ అవినీతి వల్లే ఏపీ అభివృద్ధి చెందలేదన్నారు. గత ఐదేళ్లలో ఏపీ అభివృద్ధి కుంటుపడిందన్నారు. రాష్ట్రానికి త్వరలో మంచి రోజులు రానున్నాయని, వచ్చేది బీజేపీ, టీడీపీ, జనసేన ఉమ్మడి ప్రభుత్వమేనని నూకసాని మరొక్కసారి స్పష్టం చేశారు.

జగన్ ప్రభుత్వానికి చరమ గీతం పాడాలన్న సంకల్పాలు తీసుకోవాలని నూకసాని ప్రజలకు పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి కూటమిని అధికారంలోకి తీసుకురావాలని డాక్టర్ నూకసాని బాలాజీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.